


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డు

సీఎం చంద్రబాబు అభినందనలు 2

6న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

- ప్రదానం చేయనున్న సీఎం చంద్రబాబు 4

# అమరావతిలో పనులు చకచకా



- ఎస్‌పీవీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం 3
- అమరావతిలో పూలింగ్‌లో ఇవ్వని భూములకు భూసేకరణ విధానం
- క్యారవాన్ పర్యాటకం, హోంస్టేలకు అనుమతి
- జలవనరుల శాఖలో పలు పనులకు ఆమోదం
- కుష్టువ్యాధి పదం తొలగింపు
- క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

# పుష్కరాల నాటికి పోలవరం పూర్తి



- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తవ్వాలి
- ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు
- పోలవరం ప్రాజెక్టుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు 2

# ఉత్సవాలతో పర్యాటక శోభ



- సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి
- అభివృద్ధితో పాటు ఆనందాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నాడు ఆందోళనలమయం... నేడు ఆనందమయం 6
- విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో సీఎం
- గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన డప్పు కళాకారులు
- బందరు రోడ్డులో సాంస్కృతిక కవాతు తిలకించిన ముఖ్యమంత్రి
- ఎక్స్ పో గ్రౌండ్సును సందర్శించిన సీఎం చంద్రబాబు

## భారత్ అతిపెద్ద గ్లోబల్ మార్కెట్

- యాచించే స్థాయి పోయింది..శాసించే స్థాయికి రావాలి
- స్వదేశీ సంత... గ్లోబల్ సంతగా ఎదగాలి
- భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- స్వదేశీ వస్తు కొనుగోళ్లు నినాదంగా కాదు, ఉద్యమం కావాలి
- విజయవాడలో ఖాదీ సంత కార్యక్రమంలో సీఎం చంద్రబాబు 5

## భారీ వర్షాల మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

- దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి 2
- పంటనష్టం అంచనా వేయండి
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



# ఆటో డ్రైవర్ సేవలో...

- మరో కొత్త సంక్షేమ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు
- మేనిఫెస్టోలో చెప్పకున్నా అమలు
- 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి 4
- విజయవాడ సెంట్రల్‌లో నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి పవన్, విద్యాశాఖ మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

## వైభవంగా దసరా ఉత్సవాలు

- నిర్వాహకులకు సీఎం చంద్రబాబు అభినందనలు




అమరావతి (చైతన్యరథం): దసరా ఉత్సవాలను అత్యంత పకడ్బందీగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించిన అందరినీ సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగానికి అభినందనలు. 13 లక్షల మందికిపైగా భక్తులు దుర్గమ్మ దర్శనానికి తరలిరాగా...వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసిన యంత్రాంగం భక్తుల మన్ననలు పొందింది. పండుగలు మన సంస్కృతీ సాంప్రదాయాల్లో ప్రధాన భాగం. పండుగల వేళ దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తుంది. అమ్మలగన్న అమ్మ దయతో ప్రజలు, రాష్ట్రానికి మంచి జరగాలని దుర్గమ్మను వేడుకుంటున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు బాధ్యులపై కఠినచర్యలు

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. వెదురుకుప్పం మండలం దేవళంపేటలో మంటలు అంటుకున్న కారణంగా అంబేద్కర్ విగ్రహానికి జరిగిన నష్టంపై వివరాలను తెలుసుకున్నారు. విగ్రహానికి ఆనుకుని ఉన్న షెడ్డుకు ఆగంతకులు రాత్రి నిప్పు పెట్టడటంతో అంబేద్కర్ విగ్రహానికి నష్టం జరిగిందని అధికారులు వివరించారు. జాతీయ నేతల విగ్రహాలకు అవమానం జరిగేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారని అధికారులు తెలపగా, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# పుష్కరాల నాటికి పోలవరం పూర్తి

- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తవ్వాలి
- ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు
- పోలవరం ప్రాజెక్టుపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని స్పష్టం చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74శాతం మేర పూర్తయినట్టు సీఎంకు తెలియ చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ ఈఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధానమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేవెల్ బండ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు

దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరంవద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటి కప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును వచ్చే వర్షాకాల సీజన్‌లోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## భారీ వర్షాల మృతుల కుటుంబాలకు
# రూ.4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా



- దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి
- పంటనష్టం అంచనా వేయండి
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్‌ను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజి, తోటపల్లి బ్యారేజీ పరిధిలో భారీ ఎత్తున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఒడిశాలోని వేర్వేరు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వంశధార నదికి 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో నలుగురు మృతి చెందినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రస్తుతానికి వర్షం లేదని... అయినా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ఆయా నదుల్లో వరద ఉందని అధికారులు సీఎంకు వివరించారు. వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్తును వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని సీఎం సూచించారు. వరద కారణంగా నీట మునిగిన పంటను కూడా లెక్కించి పంట నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. అదే సమయంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకుగానూ రిజర్వాయర్లను నీటితో నింపాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

### అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై
## సీఎం చంద్రబాబు అభినందనలు

- సీఎంను కలిసి అవార్డు, ప్రశంసా పత్రం అందించిన మంత్రి సంధ్యారాణి, జీసీసీ ఎండీ

అమరావతి (చైతన్యరథం): అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించుకున్న గిరిజన సహకార సంస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అరకు వ్యాలీ కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా మారిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రియ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువాసనలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకు కాఫీకి మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇటీవల జీసీసీ–టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో దేశంలో తొలిసారిగా ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి కానుందని సీఎంకు ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి వివరించారు. నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తిగా బీన్ టు కప్ మోడల్ అభివృద్ధి కానుందని... తద్వారా అరకు కాఫీకి మరింత మార్కెట్ వస్తుందని మంత్రి సంధ్యారాణి వివరించారు.





# అమరావతిలో పనులు చకచకా

- ఎస్పీవీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం
- అమరావతిలో పూలింగ్‌లో ఇవ్వని భూములకు భూసేకరణ విధానం
- క్యారవాన్ పర్యాటకం, హోంస్టేలకు అనుమతి
- జలవనరుల శాఖలో పలు పనులకు ఆమోదం
- కుష్టువ్యాధి పదం తొలగింపు
- క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




అమరావతి (చైతన్యరథం): ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్త్రీశక్తి పథకాన్ని ఇప్పటికే 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారు. ఈ కారణంగా ఆటో డ్రైవర్లకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రత్యేక ప్రాజెక్టుల అభివృద్ధి, అమలు, నిర్వహణ కోసం కంపెనీల చట్టం కింద స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి దీని పరిధిలోకి తెస్తారు. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024–29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. క్యాబినెట్ నిర్ణయాలను పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. కుష్టు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది.

## అమరావతి నిర్మాణంలో మరో ముందడుగు..

అలాగే, రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. అటు ప్రభుత్వ భవన సముదాయాల పక్కన ఉండి.. భూ సమీకరణలో ఇవ్వని భూములను కూడా సేకరణ ద్వారా తీసుకోవాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అమరావతి భూముల విషయంలో పూర్తిస్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయి.

## పలు రిజర్వాయర్లకు మరమ్మతులు

హంద్రీ– నీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్– దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద బలహీనంగా మారిన కట్టలకు రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్.. 2021లో వచ్చిన భారీ వరదల్లో మరమ్మతులకు గురైనా పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హంద్రీనీవా సుజలస్రవంతి వ్యవస్థ లోని ములపల్లి ట్యాంక్ (నారావారిపల్లె సమీపంలో) మరియు 4 క్యాస్కేడింగ్ ట్యాంకులు, కల్యాణి డ్యామ్‌కు నీటి సరఫరా పనులకు రూ.126.06 కోట్లతో పరిపాలనా ఇచ్చే ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. 1.15 లక్షల ఎకరాలకు సాగు నీరు, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించడానికి 2017–18 ప్రాంతంలో టెండర్లు పిలిచినా పనులను ప్రారంభం కాలేదని, గత ప్రభుత్వం ఈ పనులను రద్దు చేసింది. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అదే విధంగా అనంతపురం – ఉరవకొండ – వజ్రకరూరుకి కొత్త లిఫ్ట్ స్కీంకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగునీరు, తాగునీరు వస్తుందని వివరించారు.

అనంతపురం మిడ్ పెన్నార్ ప్రాజెక్ట్‌కు రబ్బరు సీల్స్ మార్చడం, కొత్త వాక్‌వే వంతెన నిర్మాణం, రేడియల్ క్రెస్ట్ గేట్లకు ఇసుక బ్లాస్టింగ్, పెయింటింగ్, కొత్త ప్రధాన కంట్రోల్ ప్యానెల్ బోర్డుల సరఫరా, నిర్మాణం, సబ్–డిస్ట్రిబ్యూషన్ ప్యానెల్ బోర్డులు, కంట్రోల్ ప్యానెల్ బోర్డులు, ఆనకట్ట సుందరీకరణ పనులకు రూ.5.20 కోట్లకు పరిపాలనా ఇచ్చే ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## క్యారవాన్ టూరిజం..

ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024 – 2029 మేరకు క్యారవాన్ పార్కులు, క్యారవాన్‌లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ రిబేట్, పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని అన్నారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో హోమ్‌స్టేలు/బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ (బీ అండ్ బీ) అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఫ్రేమ్ వర్క్, కొన్ని ఇన్షియేటివ్స్‌ను టూరిజం పాలసీలో చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## రూ. 1000 కోట్ల అదనపు రుణం

నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ. 1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకుంది. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని.. నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించే అవగాహన ఒప్పందానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. విజయవాడలోని ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంటల్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించినందుకు ఇందుకోసం ఒక సలహామండలి ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రైతుల నిర్వహణ నీటిపారుదల వ్యవస్థ చట్టం, 1997లోని సెక్షన్ 14కి సవరణ చేయడానికి రూపొందించిన ముసాయిదా బిల్లుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మేనేజింగ్ కమిటీ సభ్యునిగా (ఛైర్మన్ లేదా వైస్–ఛైర్మన్ లేదా ప్రెసిడెంట్ లేదా వైస్–ప్రెసిడెంట్) ఎంపికకు గతంలో ఇద్దరు పిల్లలు మించి ఉండరాదు అనే నిబంధన విధించారు. ఇప్పుడు దానిని తొలగించేందుకు మంత్రి మండలి అమోదం తెలిపింది. నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నపురం గ్రామంలో రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ స్థాపన కోసం గ్రీన్కో సంస్థకు కేటాయించిన 174.10 ఎకరాల ప్రభుత్వ భూమి రేటును ఎకరాకు రూ.5,00,000గా నిర్ణయించగా, దానిని రూ. 6.25 లక్షలుగా నిర్ణయిస్తూ రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

చైతన్యరథం

# ఆటో డ్రైవర్ సేవలో...

- మరో కొత్త సంక్షేమ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు
- మేనిఫెస్టోలో చెప్పకున్నా అమలు
- 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి
- విజయవాడ సెంట్రల్‌లో నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం... ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలో సొంత ఆటో,మోటార్ క్యాబ్,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు.

### 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్దిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది.

గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్దిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది.

### హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి

వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సీఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్‌లపై పెద్ద ఎత్తున భారం తొలగింది.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థ

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

---

# మహనీయుల బాట అనుసరణీయం

## - మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి సీఎం నివాళులు



జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనలో ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులు గాంధీజీ. ఆ మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలి. అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత దేశం సాకారం అవుతుందని సీఎం చంద్రబాబు ఉద్బోధించారు.

అదే విధంగా ఎక్స్‌లో పెట్టిన మరో పోస్ట్‌లో మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశంలో కొత్త ఉత్సాహం నింపిన భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 121వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహరహం పరితపించిన ఆ మహా నీయుడు చూపిన బాట మనకు అనుసరణీయం. లాల్ బహదూర్ శాస్త్రి త్యాగనిరతి యువతరానికి స్ఫూర్తి కావాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

# 6న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రదానం చేయనున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విజయవాడలో ఈ నెల 6న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు– 2025 ప్రదానం జరగనుంది. మొత్తం 21 కేటగిరీల్లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో అవార్డులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రకటించింది.

రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లాల్లో 1257 అవార్డులు బహూకరించనున్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు కేంద్రం ఇస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రకటించింది. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్సు స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో అవార్డులకు ఎంపిక చేశారు. మూడు దశల్లో వెరిఫికేషన్ తర్వాత పూర్తి డిజిటల్ విధానంలో అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలను అవార్డులకు ఎంపిక చేశారు.

***అవార్డులకు ఎంపికైన మునిసిపాలిటీలు:***

మంగళగిరి –తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు(నెల్లూరు జిల్లా), కుప్పం

***గ్రామ పంచాయతీలు:***

చౌడువాడ(అనకాపల్లి జిల్లా), ఆర్.ఎల్.పురం (ప్రకాశం జిల్లా), లొల్ల(కోనసీమ జిల్లా), చల్లపల్లి(కృష్ణా జిల్లా), చెన్నూరు(వైఎస్సార్ కడప జిల్లా), కనమకుల పల్లె(చిత్తూరు జిల్లా)

అద్భుత ప్రతిభ కనబరిచిన పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా అవార్డులు ఇవ్వనున్నారు.

---

# గాంధీ మార్గం అనుసరణీయం

## - మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): అహింసనే ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ముందు నడిచి కోట్లాది భారతీయుల్లో చైతన్యాన్ని రగిలించారని కొనియాడారు. గాంధీజీ ఆశయ సాధనకు మనమంతా కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు.

***నీతికి, నిరాడంబరతకు మారుపేరు లాల్ బహదూర్***

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. తుదిశ్వాస వరకు దేశం కోసం సేవలందించిన నిస్వార్థ వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు నీతికి, నిరాడంబరతకు మారుపేరుగా నిలిచారు. వారి జయంతి సందర్భంగా దేశ అభ్యున్నతికి అందించిన సేవలను స్మరించుకుందామని పిలుపు ఇచ్చారు.



# వందేళ్ల ఆర్ఎస్ఎస్‌కు

## మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): దేశసేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఐక్యత, జాతి నిర్మాణంలో విలువలకు కట్టుబడిన నిబద్ధతతో కూడిన ప్రస్థానంలో ఇదొక మైలురాయిగా అభివర్ణించారు.

# భారత్ అతిపెద్ద గ్లోబల్ మార్కెట్

- యాచించే స్థాయి పోయింది.. శాసించే స్థాయికి రావాలి
- స్వదేశీ సంత... గ్లోబల్ సంతగా ఎదగాలి
- భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- స్వదేశీ వస్తు కొనుగోళ్లు నినాదంగా కాదు, ఉద్యమం కావాలి
- విజయవాడలో ఖాదీ సంత కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



విజయవాడ (చైతన్యరథం): ప్రపంచాన్ని యాచించే స్థాయిని దాటిపోయిందని...ఇకపై శాసించే స్థాయికి భారత్ చేరుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. విజయవాడ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటుచేసిన ఖాదీ సంతకార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆత్మ నిర్భర్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్వదేశీ ఖాదీ సంత కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. స్వదేశీ ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఖాదీ సంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. దేశీయంగా చేతివృత్తుల కళాకారులు ఉత్పత్తి చేసిన వివిధ పరికరాలను, ఆర్గానిక్ ఉత్పత్తులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఖాదీ ఉద్యమంలో... స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్న వారి ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు తిలకించారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం సందర్శించారు. ఖాదీసంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాట్నంపై చంద్రబాబు నూలు వడికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దసరా రోజు సంకల్పం చిన ప్రతీ పని విజయవంతం అవుతుంది. స్వదేశీ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఖాదీ సంత కార్యక్రమం కూడా విజయం సాధిస్తుంది. ఖాదీసంత.. స్వదేశీ భారతీయ ఉత్పత్తులకు గ్లోబల్ సంతగా తయారవుతుందని ఆశిస్తున్నాను. ఆ దిశగానే భారత్ ముందడుగు వేస్తోంది. ఇప్పటి వరకూ విదేశీ వస్తువులు, విదేశీ టెక్నాలజీనే వాడుతూ వచ్చాం. ఇప్పుడు ప్రధాని మోదీ టెక్నాలజీ రంగంలోనూ స్వదేశీకి పిలుపునిచ్చారు. అందుకే బీఎస్ఎన్ఎల్ ఇటీవలే స్వదేశీ 4 జీ సాంకేతికతను దేశ ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. కోవిడ్ సమయంలో భారత్ ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్లే వివిధ దేశాల ప్రజల ప్రాణాలు కాపాడాయని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### ఆర్థికంగా అగ్రస్థానానికి..

గతంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి నుంచి భారత్ ఇప్పుడు పటిష్టమైన స్థానానికి ఎదిగింది. 2038కి ఆర్థికంగా ప్రపంచంలోనే రెండో స్థానానికి భారత్ చేరుతుంది. 2047 నాటికి అగ్రస్థానంలోకి వస్తాం. ఇదే భారత మాతకు నిజమైన నివాళి అవుతుంది. గతంలో శాటిలైట్ లను ఇతర దేశాల నుంచి ప్రయోగించే పరిస్థితి నుంచి ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపగ్రహాలను తయారు చేసి ప్రయోగించే పరిస్థితికి వచ్చేశాం. ప్రధాని మోదీ భారత దేశ మూలాలను ఎప్పుడూ గుర్తు తెస్తూనే ఉంటారు. ఆ మూలాలను వదిలిపెట్టకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. స్వాతంత్ర్యానికి పూర్వం 60 శాతం మేర వివిధ ఉత్పత్తుల ఎగుమతులు భారత్ నుంచి జరిగేవి. బ్రిటిషర్లు వచ్చాక పరిస్థితులు మారి విదేశీ వస్తువులు మనం వాడే స్థితికి చేరుకున్నాం. ఈ పరిస్థితి మారాలి. బీ ఇండియన్ బై ఇండియన్ అన్న నినాదం దేశమంతా రావాలి. దేశంలో ఉండే జనాభా మనకు అతిపెద్ద ఆస్తి, సంపద, అతిపెద్ద మార్కెట్. మన ఉత్పత్తులు మనమే వినియోగించుకుంటే డిమాండ్ పెరిగి ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయి. స్వదేశీ ఉత్పత్తుల కోసం విదేశీ వస్త్రాలను తగులబెట్టమని గాంధీజీ పిలుపునిచ్చారు. గాంధీజీ ఆ పిలుపే స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరైంది. గాంధీజీ నూలు వడికిన రాట్నమే స్వాతంత్ర్యపోరాటానికి స్ఫూర్తిని ఇచ్చింది. ఆ మహనీయుడు సత్యం, అహింస, గ్రామ స్వరాజ్యం నినాదాలతో పాటు... స్వదేశీ నినాదం కూడా ఇచ్చారు. జైజవాన్, జై కిసాన్ అని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం ఇచ్చి స్ఫూర్తిని నింపారు. ఇప్పుడు వాళ్ళిద్దరి స్ఫూర్తితో మళ్లీ స్వదేశీ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలి. దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి. అందరికీ మేలు చేసేలా కేంద్ర ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. దాంట్లో భాగంగానే జీఎస్టీ 2.0 సంస్కరణలు వచ్చాయి. ఈ సంస్కరణల కారణంగా దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ఎక్కడా ప్రభుత్వ ఆదాయం తగ్గడం లేదు. కేవలం ధనికులకు మాత్రమే కాదు.. పౌరులందరికీ సమానంగా ఫలాలు అందటం కోసమే సంస్కరణలు అని ముఖ్యమంత్రి వివరించారు.

### మన ఉత్పత్తులను మనమే ప్రమోట్ చేసుకుందాం

స్వదేశీ వస్తువుల తయారీతో పాటు వాటి వినియోగమూ దేశంలో పెద్ద ఎత్తున పెరగాలి. రాష్ట్రంలో చాలా ఉత్పత్తులు ఉన్నాయి.. వాటికి బ్రాండింగ్ వచ్చేలా చేయాలి. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొబ్బరి ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు ఇలా వేర్వేరు నాణ్యమైన ఉత్పత్తులు తయారు అవుతున్నాయి. వీటిని మనమే ప్రమోట్ చేసుకోవాలి. వీటి వినియోగం పెరిగితే.. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవటంతోపాటు.. మన ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చినట్టు అవుతుంది. దీనికి ప్రతీ పౌరుడూ ముందుకు రావాలి. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అవుతుంది. ఏటికొప్పాక, కొండపల్లి తదితర కళల్ని, చేనేత పరిశ్రమను ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మన స్వదేశీ ఉత్పత్తి అరకు కాఫీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు అంతర్జాతీయంగా మంచి బ్రాండ్‌గా అరకు కాఫీ మారుతోంది. గతంలో ఓ చిన్న ప్రభుత్వ విధానంతో ప్రపంచ వ్యాప్తంగా ఐటీ నిపుణుల్ని తయారు చేయగలిగాం. ఇప్పుడు ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం తీసుకువచ్చాం. సంస్కరణలను అందిపుచ్చుకోవాలి. అన్ని విధాలా వృద్ధి సాధించాలి. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. ఆ తర్వాత అప్పటి ప్రధాని వాజ్ పేయి సంస్కరణలకు జవ సత్వాలు ఇచ్చారు. దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇస్తామని... ఆ దిశగా అడుగులు వేస్తామని విజయదశమి రోజున సంకల్పం తీసుకుందాం. దశమి రోజు సంకల్పం తీసుకుంటే... దాన్ని సాధించుకునే అవకాశాలు వాటంతటవే వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. అంతకుముందు చేనేత కళాకారులు నేసిన అగ్గిపెట్టెలో పట్టిన చీరను ప్రముఖ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కు సీఎం చంద్రబాబు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.



## శ్రీశైలం, శ్రీకాళహస్తి ఆలయాలకు

# ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రెండు దేవాలయాలకు పాలకమండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించారు. శ్రీశైలం దేవస్థానం పాలకమండలికి 16 మంది సభ్యులను, నలుగురు ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. అదే విధంగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలికి 16 మంది సభ్యుల నియమించగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ఒకరికి అవకాశం కలిపించారు.

**1. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు**

| పేరు | అసెంబ్లీ నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1. ఎ.వి. రమణ | శ్రీకాకుళం | టీడీపీ |
| 2. బొవనేని రవణమ్మ / w/oబొవనేని వెంకటేశ్వర్లు | గిద్దలూరు | టీడీపీ |
| 3. చిటాబొట్ల భరద్వాజ్ శర్మ | శ్రీశైలం | టీడీపీ |
| 4. జి. లక్ష్మేశ్వరి | డోన్ | టీడీపీ |
| 5.గుల్ల గంగమ్మ | శ్రీశైలం | టీడీపీ |
| 6. కోడె క్రాంతి వర్ధిని | ఏలూరు | - |
| 7. శంకర శెట్టి పిచ్చయ్య | మంగళగిరి | టీడీపీ |
| 8. శ్రీమతి జావజి రేఖ గౌడ్ | ఎమ్మిగనూరు | జనసేన |
| 9. ఆలా అనిల్ కుమార్ | పర్చూరు | జనసేన |
| 10. దేవకి వెంకటేశ్వర్లు | కనిగిరి | జనసేన |
| 11. వెంకట సుబ్బారావుబొడేపూడి | గుంటూరు | టీడీపీ |
| 12. చిలివేరు కాశీనాథ్ | దేవరకొండ | టీడీపీ |
| 13.మేడ మురళీధర్ | నంద్యాల | బీజేపీ |
| 14. ఉప్పుటూరి సుబ్బలక్ష్మి / w/o బాలగురుస్వామి | కావలి | టీడీపీ |
| 15. సింధుశ్రీ డి.వి. | నంద్యాల | టీడీపీ |
| 16. పి.యు. శివమ్మ | పాన్యం | టీడీపీ |
| **ప్రత్యేక ఆహ్వానితులు** | | |
| 1. కారుపర్తి నాగ మల్లేశ్వరరావు | పి.గన్నవరం | - |
| 2. వేమిరెడ్డి కోటా రెడ్డి | కొవ్వూరు | - |
| 3. బుగ్గన చంద్రమౌలీశ్వర్ రెడ్డి | డోన్ | - |
| 4. కట్టా సుధాకర్ రెడ్డి | తెలంగాణ | - |

**2. శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు**

| పేరు | అసెంబ్లీ నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| 1. బీలా స్రవంతి | యలమంచిలి | టీడీపీ |
| 2. చిన్నపోల్ల లక్ష్మీ నారాయణ | పుట్టపర్తి | టీడీపీ |
| 3. డి.లక్ష్మమ్మ /w/oరామానాయుడు | శ్రీకాళహస్తి | టీడీపీ |
| 4. జి.గోపీనాథ్ | శ్రీకాళహస్తి | టీడీపీ |
| 5. కె.కుసుమ కుమారి | ఒంగోల | టీడీపీ |
| 6. కొమ్మనబోయిన రజని | చీరాల | టీడీపీ |
| 7. నాగరాజు కొప్పర్ల | చింతలపూడి(ఎస్సీ) | టీడీపీ |
| 8. పెనగలూరు హేమావతి w/o పెనగలూరు శ్రీను | కడప | టీడీపీ |
| 9. కొమ్మరి విజయమ్మ | నెల్లూరు సిటీ | టీడీపీ |
| 10. రుద్రాక్షుల కౌసల్యమ్మ | వెంకటగిరి | టీడీపీ |
| 11. దండి రాఘవయ్య | శ్రీకాళహస్తి | జనసేన |
| 12. పగడాల మురళీ | తిరుపతి | జనసేన |
| 13. వి.గుర్రప్ప శెట్టి | శ్రీకాళహస్తి | టీడీపీ |
| 14. కోలా వైశాలి | శ్రీకాళహస్తి | బీజేపీ |
| 15. ప్రకాశ్ రెడ్డి | తెలంగాణ | తెలంగాణ |
| 16. కల్లె సావిత్రి | రాజంపేట | టీడీపీ |
| **ప్రత్యేక ఆహ్వానితులు** | | |
| 1. చగణం శైలజ | శ్రీకాళహస్తి | - |

# ఉత్సవాలతో పర్యాటక శోభ

- సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి
- అభివృద్ధితో పాటు ఆనందాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నాడు ఆందోళనలమయం... నేడు ఆనందమయం
- విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు
- గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన డప్పు కళాకారులు
- బందరు రోడ్డులో సాంస్కృతిక కవాతు తిలకించిన ముఖ్యమంత్రి
- ఎక్స్ పో గ్రౌండ్సును సందర్శించిన సీఎం చంద్రబాబు



విజయవాడ (చైతన్యరథం): సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుని భావితరాలకు అందివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. విజయవాడలో గత 11 రోజుల నుంచి జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ ముగింపురోజున గురువారం కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. దసరా వేడుకల్లో భాగంగా చేపట్టిన సాంస్కృతిక సంబరాల్లో భాగంగా ఇందిరా గాంధీ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ సాంస్కృతిక కవాతు నిర్వహించారు. ఈ కవాతును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 3 వేల మందితో వివిధ కళా రూపాలు, నృత్యాలతో భారీ ఎత్తున కవాతు జరిగింది. డప్పు కళాకారుల ప్రదర్శనకు గిన్నిస్ బుక్ రికార్డు దక్కింది. అనంతరం గొల్లపూడి ఎక్స్ పో గ్రౌండ్సులో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఎక్స్ పోలో ఏర్పాటు చేసిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన రోబో కిచెన్ విశేషాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... సంక్షేమం, అభివృద్ధి అవసరం... అదే సమయంలో మానసిక ఆనందం కూడా అవసరమే అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకోవాలి. మానసికంగా ప్రజలకు ఉల్లాసం ఉండాలి. నృత్య రీతులు, సంగీతం, సాహిత్యం, కళలు అన్నీ మన సంస్కృతిలో భాగం. కనుమరుగవుతున్న ఇలాంటి కళల్ని కాపాడుకోవాలి. వారసత్వంగా వచ్చిన ఈ కళలను భావితరాలకు అందివ్వాలి. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా 280కి పైగా ఈవెంట్లను నిర్వహించారు. 2.50 లక్షల మంది వీటిని వీక్షించారు. హెలీ రైడింగ్ సహా వేర్వేరు సాహస క్రీడల్ని కూడా నిర్వహించి విజయవాడ ఉత్సవ్ ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని సీఎం అభినందించారు.



## ఆలయాలే మన సంపద

దుర్గమ్మ ఆశీస్సులు... కృష్ణమ్మ కరుణ విజయవాడకు ఉంది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వాళ్లు మళ్లీ ఇక్కడే స్థిరపడడానికి మూడేళ్లలో వెనక్కి వస్తారు. విజయవాడ ఉత్సవ్‌తో నగరంలో నూతన ఉత్సాహం కన్పిస్తోంది. ఎంజీ రోడ్డులో సాంస్కృతిక కవాతు నిర్వహించారు. డప్పు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డును సాధించారు. గరగలు, కొమ్ముకోయ, తప్పెటగుళ్లు, కర్రసాము, బుట్టబొమ్మలు, భేతాళసెట్టు, నాసిక్ డోల్ లాంటి కళారూపాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శించాయి. ఇవన్నీ ఆధ్యాత్మికతను పెంచేవే. పర్యాటకాన్ని అభివృద్ధి చేసేవే. టెంపుల్ టూరిజం కూడా ఏపీ ఆర్థికాభివృద్ధికి ముఖ్యం. ఏపీలో ఉన్న పుణ్యక్షేత్రాలు మన సంపద, మన వారసత్వం అని సీఎం చంద్రబాబు అన్నారు.



## ప్రజా సహకారంతో మరింత అభివృద్ధి

ఏడాదిన్నర కిందటి వరకూ రాష్ట్ర ప్రజల ముఖాల్లో ఆనందమే లేదు. ఎక్కడ చూసినా భయం, దాడులు, ఆవేదనే నాడు రాజ్యమేలాయి. కూటమి అధికారంలోకి వచ్చాకే ప్రజల ముఖాల్లోకి స్వేచ్ఛ, సంతోషం వచ్చింది. పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి సుపరిపాలన అందిస్తామని ఇచ్చిన హామీని విశ్వసించి కూటమిని రికార్డు స్థాయిలో గెలిపించారు. ఈ సహకారాన్ని భవిష్యత్తులోనూ అందించాలి. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ప్రజలదే. రూ. 2.50 లక్షల చొప్పున ప్రజలందరికీ యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు తీసుకువచ్చిన రాష్ట్రం ఏపీనే. తల్లికి వందనంతో చదువుకునే పిల్లలందరికీ అండగా నిలిచాం. ప్రజలు ఆనందంగా ఉండేలా సమాజ నిర్మాణం చేస్తామని హామీ ఇస్తున్నానని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు, సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ ప్రతినిధులు పాల్గొన్నారు.









చైతన్యరథం

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

- సత్యం-అహింస ఆయన మార్గం
- విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ చారిత్రాత్మక విజయం
- అసత్యం, అవినీతి, అహంకారమే జగన్ రెడ్డి పాలన చిహ్నాలు
- సూపర్ సిక్స్ సూపర్ హిట్‌చ అర్హులందరికీ లబ్ధి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): మహాత్మాగాంధీ చూపిన సత్యం- అహింస బాటలో నడుస్తూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పరుగులు తీయిస్తున్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, విజయదశమి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటీష్ ప్రభుత్వ హింసలకూ, నిర్బంధాలకూ తలొగ్గకుండా సత్యం-అహింస అనే రెండు ఆయుధాలను ఎంచుకుని పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారన్నారు. గాంధీజీ నడిచిన మార్గంలోనే నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా సత్యం-అహింస అనే రెండు ఆయుధాలతో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారన్నారు.

**జగన్ రెడ్డి పాలనలో హింస - అసత్య హామీలు**

గత ప్రభుత్వ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం హింస, అబద్ధ ప్రచారాలు, కక్షసాధింపుల బాటలో నడిచింది. డాక్టర్ సుధాకర్ ఘటన, అనంతబాబు కేసు, యువనేత నారా లోకేష్ పాదయాత్ర సమయంలో అడ్డంకులు, కేసులు ఇవన్నీ ప్రజలు ఇంకా మరిచిపోలేదు. వైసీపీ పాలనలో ప్రజల గళాన్ని అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడారు. అంతేకాకుండా నేటి ముఖ్యమంత్రి చంద్రబాబుని నాడు నిరాధార ఆరోపణలతో అక్రమంగా జైలు పాలు చేసిన ఘటనను రాష్ట్ర ప్రజలు మరువలేరు. నేటి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని కూడా ప్రతి అడుగులోనూ అడ్డుకున్నారని పల్లా తీవ్రంగా విమర్శించారు.

అయితే నేడు సీఎం చంద్రబాబు సత్యం-అహింసను ఆచరణలో పెట్టి రాష్ట్రాన్ని సుభిక్ష పాలన వైపు తీసుకెళ్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ ఉద్యోగాలు, సంక్షేమం, అభివృద్ధి.. మూడు రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఇది గాంధీజీ స్ఫూర్తికి తగిన నిజమైన నాయకత్వమని పల్లా కొనియాడారు.

**నిలబడిన విశాఖ ఉక్కు**

ప్రత్యేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు చూపిన కృషి చారిత్రాత్మకం. కేంద్ర నిధుల నుంచి రూ.14,000 కోట్ల రివైవల్ ప్యాకేజీ సాధించడం, అందులో ఇప్పటికే రూ.9,500 కోట్లు జమ కావడం, ఉత్పత్తి పెరగడం.. ఇవన్నీ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు బలమైన పునాది వేస్తున్నాయి. కార్మికులలో కొత్త నమ్మకం కలిగింది. ఇది కేవలం విశాఖపట్నానికే కాదు, మొత్తం రాష్ట్రానికి గర్వకారణమని పల్లా అన్నారు.

## అమీన్ పీర్ దర్గా ఉరుసుకు ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్‌కు ఆహ్వానం

- నవంబర్ 5 నుండి 9వ తేదీ వరకు కడప దర్గా ఉరుసు మహోత్సవం



అమరావతి (చైతన్యరథం): కడప అమీన్ పీర్ దర్గా( పెద్ద దర్గా) ఉరుసు మహో త్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను దర్గా ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పీర్ దర్గా ప్రతినిధుల బృందం మంత్రి ఫరూక్‌ను కలిసింది. నవంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉరుసు మహోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి ఫరూక్‌కు ప్రతినిధుల బృంద సభ్యులు వివరించారు. ఉరుసు మహోత్సవానికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని, అందుకు తగినట్లుగా ఉరుసు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అమీన్ పీర్ దర్గా మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కడపలో జరిగే అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవానికి తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.

# అంబేద్కర్‌కి అవమానం.. బాధ్యులపై కఠిన చర్యలు

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్‌కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనను మంత్రి స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శు క్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ....ఈ ఘటన జరగడం దురదృష్టకరం అన్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఇప్పటికే సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. దోషులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. దెబ్బతిన్న విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎవరూ మాట్లాడొద్దు. జాతీయ నేతల విగ్రహాలకు అవమానం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మంత్రి డా. స్వామి స్పష్టం చేశారు.

## విదేశీ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

- పెట్టుబడులతో రాష్ట్రానికి రండి
- పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది
- పునరుత్పాదక విద్యుత్ రంగ సంస్థలకు విస్తృత అవకాశాలు
- ఫ్రాన్స్ పెట్టుబడిదారులకు మంత్రి గొట్టిపాటి పిలుపు



అమరావతి (చైతన్యరథం): విదేశీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో విదేశీ పెట్టుబడిదారులకు విస్తృత అవకాశాలున్నాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సమ్మిట్‌లో ఫ్రాన్స్ పారిశ్రామికవేత్తలు పాల్గొనాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫ్రాన్స్ పెట్టుబడిదారులను అధికారికంగా ఆహ్వానించారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్ లో ఇండో-ఫ్రెంచ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి గొట్టిపాటి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పెట్టుబడిదారులకు మంత్రి గొట్టిపాటి వివరించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించారు. దీనితో పాటు రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024 అమలు తీరును ఫ్రాన్స్ పెట్టుబడిదారులకు తెలియజెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే వివిధ ప్రభుత్వ పాలసీలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పెట్టుబడిదారులు అంది పుచ్చుకోవాలని మంత్రి కోరారు. పెట్టుబడి ప్రోత్సాహకాలు, రోడ్డు కనెక్టివిటీతో పాటు అందుబాటులో ఉన్న వివిధ రకాల సదుపాయాలను ఫ్రాన్స్ పారిశ్రామికవేత్తలకు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఏపీకి సహజ సిద్ధంగా ఏర్పడిన సుదీర్ఘ తీర ప్రాంతం, అభివృద్ధి చెందిన ఓడరేవులు, విమానాశ్రయాలు, కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడిదారులకు రాష్ట్రం అత్యంత అనుకూలంగా ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వంతో రాష్ట్రం పురోగమిస్తోందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి వివరించారు. అనంతరం ఫ్రాన్స్‌లో పునరుత్పాదక విద్యుత్ రంగం సంస్థల్లో ఒకటైన ఈడీఎఫ్ సంస్థ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఉన్నపెట్టుబడి అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఫ్రాన్స్ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆహ్వానించారు. ఈ రోడ్ షో లో ఏపీ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, సీసీఐఎఫ్ఐ ప్రెసిడెంట్ కౌమార్ ఆనంద, భారత రాయబార కార్యాలయం కౌన్సెలర్ షాలియా షా, ఇతర అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ ద్రోహి జగన్‌రెడ్డి

- తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం జరగకుండా అడ్డుకుంటున్న వైసీపీ
- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి



అమరావతి (చైతన్యరథం): బీసీ వర్గాలకు చెందిన తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం జరగకుండా వైసీపీ అడ్డుకుంటోందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి విమర్శించారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లే ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పినా.. ఇప్పటికీ ఆ పార్టీ అదే కూరత్వాన్ని కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ గొప్పలు చెప్పుకునే వైసీపీ.. స్థానిక సంస్థల్లో అన్న ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో బడుగు, బలహీన వర్గాలకు అమలు చేసిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందన్నారు. ఈ కుదింపుతో దాదాపు 16,800 మంది బీసీలు అధికార పదవులకు దూరం అవ్వటానికి జగన్ రెడ్డి కారణం అయ్యాడు. ఐదేళ్ల వైసీపీ పాలనలో 26 మంది బీసీలను హత్య చేసి, 750 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. 2,500 మందిపై దాడులు జరిగాయి. జగన్ రెడ్డి పాలనలో ప్రపంచం అంతా కరోనాతో బాధపడితే.. ఆంధ్ర రాష్ట్రం మాత్రం ఇటు కోవిడ్-19తో, అటు జగన్‌తో ఇబ్బంది పడింది. తెలుగుదేశం పార్టీ జెండాను బలంగా మోశాడనే కారణంతో తోట చంద్రయ్యనువైసీపీ నాయకులు అతి కిరాతకంగా నడిరోడ్డు మీద గొంతుకోసి హతమార్చిన ఘటనను గుర్తు తెచ్చుకుంటేనే ఎంతో బాధకలుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయాలనే ఆలోచనతో ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టింది. వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆ కుటుంబంలో ఎవరికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వకూడదని చెప్పిన తీరు ఎంతో హేయంగా ఉంది. నా బీసీలు, నా ఎస్సీ, నా ఎస్టీలు అంటూ చెప్పుకునే జగన్ రెడ్డే బొత్స సత్యనారాయణతో ఇలా మాట్లాడించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది చంద్రయ్య బీసీ వర్గానికి చెందిన వారు కాబట్టే ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించిందనేది స్పష్టమవుతోంది. శాసనమండలి సాక్షిగా బీసీల ప్రగతిని జగన్ రెడ్డి డైరెక్షన్ లో బొత్స సత్యనారాయణ అడ్డుకున్నది వాస్తవం కాదా? జగన్ రెడ్డి పెత్తందారి పోకడలు దీనిద్వారా స్పష్టంగా వెల్లడవుతున్నాయి. బీసీల ప్రగతిని అడ్డుకున్న వైసీపీకి రాజకీయ సమాధి కట్టేది బీసీలే అని గుర్తు పెట్టుకోవాలి. ఇటీవల వడ్డెర సోదరుల మీద జరిగిన దాడిని, అలాగే 15 రోజుల క్రితం రజక సోదరుల మీద కులం పేరు మీద జరిగిన దాడి.. ఇవన్నీ వైసీపీ నాయకుల దాష్టీకాలకు నిదర్శనంగా నిలుస్తాయి. రానున్న రోజుల్లో 11 సీట్లు కాదు కదా.. కనీసం 1 సీటు కూడా వైసీపీకి గెలిచే అవకాశం లేదు. నక్సలైట్ల చేతిలో చనిపోయిన పిన్నెల్లి సుందరామి రెడ్డి కుటుంబానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తు చేసుకోవాలి. అదే తోట చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయిస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవి హితవు పలికారు.

# పంటల నష్టంపై తక్షణం ప్రాథమిక అంచనా

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్
- ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా పంటనష్టాలపై తక్షణం ప్రాథమిక అంచనాలు రూపొందించాలని అధికారులను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఒడిశా రాష్ట్రంలోని గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల సిబ్బందిని కూడా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు తరలించి పంటల అంచనాలు వేయడంలో, రైతులకు సహాయం చేయడంలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది. వాయుగుండం, వర్షాల ప్రభావం ఎంతటి సవాళ్లను విసిరినా, అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు.

**భారీ వర్షాలు, వరద పరిస్థితులపై ఆరా**

ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంసిద్ధత

**- మంత్రి జనార్దన్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల భేటీ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ ముందుకు వచ్చింది. బెంగళూరుకు చెందిన ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో భేటీ అయ్యారు. సంస్థ వ్యవస్థాపకుడు సుహాస్ తేజస్కంధ, సంస్థ ప్రతినిధి ఆర్. జీ ప్రవీణ్ మంత్రిని కలిసి రాష్ట్రంలో అటానమస్ కాంబోట్ ఎయిర్ క్రాఫ్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీ యూనిట్ ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 7దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. భవిష్యత్తులో 80కి పైగా దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. అనంతపురం జిల్లాలో తమ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. యుద్ధ రంగంలో ఏఐ టెక్నాలజీని వినియోగించి, తక్కువ వ్యయంతో అధునాతన ఏరో స్పేస్ పరికరాలు, యంత్రాల తయారీ చేయడంలో ఈ సంస్థకు మంచి అనుభవం ఉంది. జాతీయ భద్రతను పెంపొందించే విధంగా, అధునాతన సాంకేతికతను వినియోగించి రక్షణ పరికరాలు తయారీ చేస్తోంది.

కాగా దేశంలో డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ హబ్ గా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపే క్రమంలో ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ పెట్టుబడులు ఒక ముందడుగుగా మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నేడు దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతోందన్నారు. రాష్ట్రంలో నూతన పెట్టుబడులు రాకతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమరావతిలో పెట్టుబడులకు మలేషియా కంపెనీల ఆసక్తి

- ఐదేళ్లలో రూ.6000 నుంచి 10000 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు
- సచివాలయంలో మంత్రి నారాయణతో ఆ దేశ ప్రతినిధుల భేటీ
- రాజధాని నిర్మాణం గురించి వివరించిన మంత్రి
- రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): అమరావతిలో రాబోయే ఐదేళ్లలో రూ.6వేల నుంచి 10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తోంది. పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ శుక్రవారం అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆ తర్వాత సచివాలయంలో వారితో భేటీ అయ్యారు. ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా – ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు, పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధికి భారత్ తో కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు. ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణకు వివరించారు. ప్రధానంగా ఐదు కీలక సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి. ఎడ్యుకేషన్, టూరిజం – హాస్పిటాలిటీ, ట్రేడ్ అండ్ కామర్స్, రియల్ ఎస్టేట్ (టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్,అభివృద్ధి,మౌలిక వసతులు కల్పన), తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్‌ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది. అలాగే ఫైవ్ స్టార్ హెూటల్స్ ఏర్పాటుకు బెర్జయ గ్రూప్ ముందుకొచ్చింది.

**ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా..**

అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి, పనులు కూడా ప్రారంభమయ్యాయని, నిర్దేశిత గడువులో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. రాజధానిలో 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరలోగా, 1500 కిమీ మేర లే అవుట్ రోడ్లు రెండేళ్లలోగా, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు చెందిన 4000 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు. అలాగే పాలనా భవనాలైన సచివాలయం టవర్లు, అసెంబ్లీతో పాటు హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకుని ముందుకెళ్తున్నామన్నారు. గత మూడు నెలలుగా వర్షాల వల్ల పనులకు కొంతమేర ఆటంకం కలిగిందని, రాబోయే రోజుల్లో పనులు వేగవంతం అవుతాయని మలేషియా బృందానికి మంత్రి నారాయణ వివరించారు.

ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఈయూ విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించిన మంత్రి**



విజయవాడ (చైతన్యరథం): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఉద్యోగసంఘ నాయకులు కోరారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ప్రతినిధులు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రిని కలుసుకుని ఉద్యోగుల ప్రధాన సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆగస్టు 28న సీఎం అనుమతి ఇచ్చినా, జీఓ ఇంకా రాకపోవడంతో 6,000 మంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ వరకు బకాయిగా ఉన్న రూ.360 కోట్లు తక్షణం చెల్లించాలని కోరారు. స్త్రీ శక్తి పథకం మరింత విజయవంతం కావాలంటే 3,000 కొత్త బస్సులు కొనుగోలు చేసి, 10,000 సిబ్బంది నియామకాలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన వారికి ఆర్.ఇ.ఎం.ఎస్ స్కీమ్ అమలు, విధుల్లో ఉన్న ఉద్యోగుల పలు వినతుల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత సమస్యలపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈయూ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. నరసయ్య నేతృత్వంలోని ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, శుక్రవారం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును విజయనగరం జిల్లా కేంద్రంలో గల ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ తనకు గవర్నర్ గా అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నారని నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నానని అన్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన అరటి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం మండలం పూతిక వలస, కస్పా గదవలస, సీతంపేట గ్రామాల్లో గత ఆదివారం భారీగా వీచిన ఈదురుగాలులు నేలకొరిగిన అరటి పంటలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం పరిశీలించారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకి నష్ట పరిహారం కూటమి ప్రభుత్వం నుండే అందేవిధంగా కృషి చేస్తానాని చెప్పారు.

ఈ కార్యక్రమం సంబంధిత అధికారులు మరియు మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్, కర్రి శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటన



శ్రీకాకుళం (చైతన్యరథం): బంగాళాఖాతం అల్పపీడనం కారణంగా ఎగువన ఉన్న ఓడిషాతో పాటు నియోజకవర్గంలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు మహేంద్ర తనయ, వంశధార నదులు ఉప్పొంగి నదీ పరిసర గ్రామాలు జలమయం కావడంతో ఆర్డీవో, ఎమ్మార్వో, తదితర ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి వరద ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటించారు.

లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత గ్రామాలైన, కరజాడ బైరి, గార మండలం బురవెల్లి, ఆరింగిపేట, కళింగపట్నం, తాన్నాయపేట తదితర ప్రాంతాల్లో ముంపు గురైన పంటలను పరిశీలించిన పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేసి వరద ప్రభావిత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వరద ప్రభావం వలన నష్టపోయిన పంటలకు గాను ప్రభుత్వమే ఆదుకుంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. వరద ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయం అందే వరకు తగిన చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇస్తూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ధైర్యంగా ఉండాలన్నారు. ఎవ్వరు ఆధైర్య పడవద్దు ప్రభుత్వం, అధికారులు ముందుకు వచ్చి సహాయక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# విశాఖపై వాయు విలయం... భారీగా కూలిన వృక్షాలు



విశాఖ: దసరా రోజు నగరంలో భారీగాలులతో కూడిన వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల పచ్చని చెట్లు నేలకూలాయి. భారీ వృక్షాలు కన్నా.. చిన్నమొక్కలు అధికంగా కూలిపోయాయి. ఆ రోజు మార్కెట్కు సెలవు కావడంతో ప్రజలంతా ఇళ్లల్లోనే ఉన్నారు. పడిపోయిన చెట్లన్నీ రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. కొంత రవాణాకు అంతరాయం కలిగినా జీవీఎంసీ సిబ్బంది ఎప్పటికప్పుడు స్పందించి ఆ చెట్లన్నీ కొట్టేసి పక్కకు నెట్టారు. రవాణాకు ఇబ్బందిగా లేని వృక్షాలను అలాగే వదిలేశారు. ఇంకా తొలగించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా విద్యుత్తు, కేబుల్ వైర్లు ఎక్కడికక్కడే తెగిపోవడంతో కొంతమేర అంతరాయం ఏర్పడింది.

**విజయనగరంలో విరిగిన విద్యుత్ స్తంభాలు**

ఉమ్మడి విజయనగరం జిల్లాలో



వర్ష ప్రభావానికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చీపురుపల్లి మండలంలో వర్షాలకు జనజీవనం స్తంభించింది. రోడ్లపై చెట్లు పడి రాకపోకలకు అంతరాయం కలిగింది. విద్యుత్ సరఫరా నిలిచింది. చీపురుపల్లి-సుభద్రాపురం రహదారిపై వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది. మెరకముడిదాం మండలం కొట్టకరంలో నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. గుర్ల మండలం గవిడిపేట వద్ద రోడ్డుపై చెట్టుపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెర్లాం మండలం లోచర్ల, తమ్మయపాలెంలో విద్యుత్ సరఫరా నిలిచింది. దత్తిరాజేరు మండలం భూపాలరాజపురంలో 6 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దత్తిలో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం కలిగింది. రోడ్డుపై పడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు.

**రవాణాకు అంతరాయం**

పార్వతీపురం మన్యం జిల్లా నర్సిపురంలో ఇంటి గోడ కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. పార్వతీపురం వెంకంపేట మార్గంలో రోడ్డుపై చెట్టు పడి రవాణాకు అంతరాయం కలిగింది. సీతానగరం మండలం అంటిపేట సమీపంలోనూ, గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్పేటలో రోడ్డుపై చెట్టు విరిగిపడింది. రోడ్లపై పడిన చెట్టును తొలగించి రాకపోకలను పోలీసులు పునరుద్ధరించారు. పార్వతీపురం మండలం గంగాపురం, కవిటిభద్రలో విద్యుత్ స్తంభాలు, చెట్టు విరిగిపడ్డాయి.

# జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదాయం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జీఎస్టీ 2.0ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక 25వ డివిజన్లోని వ్యాపారులు, ప్రజలకు అందించడం జరిగింది. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సదరు డివిజన్లోని షాపులు, ప్రజల వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ కర పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... జీఎస్టీ 2.0 కింద అనేకమైన స్లాబ్స్ ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. అలాగే ఇళ్లల్లో పిల్లలు వాడే ఎరేజర్స్ గాని పెన్సిల్స్ కానీ టాక్సే లేదన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ.15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తున్నారని అన్నారు. వాహన మిత్ర ద్వారా ప్రతి ఆటో డ్రైవర్కి రూ.15000 అందనున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. డివిజన్ ఇన్ఛార్జ్ తవ్వా రాజా పర్యవేక్షణలో, డివిజన్ ప్రెసిడెంట్ ముద్రగడ జయరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందు, అర్లపల్లి బబ్లు, శెట్టి జగదీష్, కదలి రామకృష్ణ, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి, దాస్యం ప్రసాద్, అక్కిరెడ్డి ప్రసాద్, దుర్గ, చాపల చిన్నరాజు, గౌతమి, కురగంటి త్రినాథ్,అమీర్ రాజా, గుత్తుల సత్యనారాయణ, ఆదారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

## ● నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శిరీషదేవి



రంపచోడవరం (చైతన్యరథం): మౌలిక వసతులు కల్పనలో ప్రాధ్యానతా క్రమంలో అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తున్నామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని కిర్రాబు, ముల్లిమెట్ల గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయా నిర్మాణాలు పూర్తి నాణ్యతతో చేయాలని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా స్థానిక నాయకులు తమ దృష్టికి తేవాలన్నారు. పంచాయతీ భవనం నిర్మాణం కొరకు పంచాయతీ రాజ్ విభాగం RGSA నుండి రూ.20 లక్షలు మరియు NREGS నుండి రూ.12 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ముల్లిమెట్ల గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మాణం కొరకు పీఎం జనమన్ నిధులు రూ.12లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఆయా నిర్మాణాలు కాల పరిమితిలోపు పూర్తి చేయాలన్నారు.

ఆయాచోట్ల ప్రజలు పలు మౌలిక వసతులు కొరకు విన్నవించగా వినతులు స్వీకరించిన ఆమె సంభంధిత అధికారులతో నేరుగా మాట్లాడి ఆయా పనులు చేసి పురోభివృద్ధి నేరుగా తనకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు మరియు మౌలిక వసతులు విభాగం డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఏఎంసీ డైరెక్టర్లు కేసిరెడ్డి శివ, గట్టి మాణిక్యం, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, దూసరపాము ఎంపీటీసీ నల్ల సత్తిబాబు స్థానిక సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, నాగేంద్ర, గున్నయ్య, బీజేపీ మండలం అధ్యక్షులు తాము సూరిబాబు, జనసేన ప్రతినిధి బొదిరెడ్డి త్రిమూర్తులు, బారంగి అనుదీప్, ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లాభం - కుటుంబాలకు ఆదా

**●సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ రైతులకు అవగాహన ర్యాలీ... పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు జగ్గంపేటవ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయం వద్ద నిర్వహించినసూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ముందుగా వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్న నెహ్రూకు ఘనంగా స్వాగతం పలికి ట్రాక్టర్లు, విత్తనాలు, ఎరువులు, మోటర్ స్పేర్స్‌తో అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ పరికరాల ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం తాళ్లూరు గ్రామానికి చెందిన రైతు గ్రూప్‌కు సబ్సిడీ ద్వారా మంజూరైన డ్రోన్ అందించారు. స్వయంగా ట్రాక్టర్ నడిపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి జ్యోతుల కాలనీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రైతులు, ప్రజలకు నేరుగా లాభం చేకూరింది. 18% మరియు 12% స్లాబులను తగ్గించి 5% కే పరిమితం చేయడంతో వ్యవసాయ పరికరాలు, వస్తువుల ధరలు తగ్గాయి. కొన్ని వస్తువులు అనగా పాలు వంటి వాటికి జీరో శాతం జీఎస్టీకిచేరడం శుభపరిణామం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి నిజమైన అండగా నిలుస్తున్నాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీలా మహేష్, గంపెళ్ల శ్రీనివాస్, వ్యవసాయధికారి నరసింహం, ఉద్యాన అధికారి శ్రీవల్లి, ఎండిఓ, ఎమ్మార్వో, ఏఈ ఓ లు, గ్రామ వ్యవసాయ ఉద్యన సహాయకులు, పంచాయతీ సెక్రెటరీ శివ, రెండు మండలాల రైతులు, ఎరువుల డీలర్లు, ట్రాక్టర్ మరియు స్ప్రేయర్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు ఉపశమనం




పామర్రు (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఉపశమనం, వ్యాపారానికి ఊపిరి కలిగిందని నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. శుక్రవారం పెదపారుపూడి గ్రామంలో జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలు కలిగించే చారిత్రాత్మక అడుగు కొనియాడారు. "జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా కూలీలు, రైతులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయాలు తగ్గుతాయి. ఇదే సమయంలో వ్యాపారరంగం ఊపిరి పీలుస్తుంది. ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులకు లాభం చేకూరుతుంది" అని వివరించారు. పెదపారుపూడి మండలం పెదపారుపూడి గ్రామంలో పర్యటిస్తూ దుకాణదారులు, చిరు వ్యాపారులు, రైతులు, మహిళా సంఘాలతో సమావేశమై జీఎస్టీ తగ్గింపుతో కలిగే లాభాలను సులభమైన పద్ధతిలో వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ DWMA N.V శివప్రసాద్ యాదవ్, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న కోడెల శివరాం



అమెరికా (చైతన్యరథం): అమెరికాలోని కన్నటికట్ నగరంలో గత గురువారం జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు, కన్నటికట్ తెలుగు అసోసియేషన్ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కడ స్థిరపడిన రాష్ట్రానికి చెందిన ఉద్యోగులు, వ్యాపార రంగంలో స్థిరపడిన వారు కోడెల శివరాంకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. అనంతరం కోడెల శివరాం మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు జాతికి ఒక గుర్తింపు తీసుకొని వస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగు వారిని ప్రపంచ పటంలో స్థానం కల్పించడమే కాకుండా, ప్రతి రంగంలో తెలుగు వారిలో ఉన్న పట్టుదలను, క్రమశిక్షణను ప్రపంచంలో ఉన్న అన్ని రంగాలలో మన వారు ఎన్నో విజయాలు సాధించి మనకు మనమే పోటీ అనే విధంగా తెలుగు వారికి ఒక చారిత్రాత్మక స్థానం కల్పించిన గొప్ప అభివృద్ధి కాముకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా గూగుల్ డేటా సెంటర్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటుకు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆర్సెలర్, రిలయన్స్, మిట్టల్, బీపీసీఎల్ రిఫైనరీ, గూగుల్, టీసీఎస్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలను మన రాష్ట్రంలో నెలకొల్పి, రాష్ట్రాన్ని దేశానికే ఒక ఆదర్శ రాష్ట్రంగా, మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దడంలో లోకేష్ కృషి, పట్టుదల రాష్ట్ర అభివృద్ధిలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడి కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మానస పుత్రికగా వారు ప్రతిష్ఠాత్మకమైన చేపట్టిన పీ4 గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం టీడీపీ బీజేపీ, జనసేన పార్టీలు ఒకే కుటుంబంలాగా కలసి విజన్ 2047 కోసం పనిచేస్తూ రాజకీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి, 2029లో మరో మారు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే కార్యక్రమలో ఈనాటి నుండి మనం ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అయ్యి రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలి అని పిలుపునిచ్చారు. ఏ మాత్రం కొద్దిపాటి అవకాశం ఉన్న మనకు జన్మనిచ్చిన జన్మ భూమి రుణం తీర్చుకొనే పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి, చంద్రబాబు కల సాకారం అయ్యేలా కృషి చేయాలి అని కోడెల శివరాం అభ్యర్థించారు. కోడెలకి తమకి గల ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకొంటూ, ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన, ఎన్ని సార్లు వ్యక్తిగత, రాజకీయ, భౌతిక దాడులు జరిగినా, ప్రాణాలు పోయినా పర్లేదు అంటూ పణంగా పెట్టి, 35 ఏళ్ళ నమ్మిన ఒకే పార్టీ, ఒకే నాయకుడితో కలిసి పని చేసిన వ్యక్తి పల్నాటి పులి కోడెల శివప్రసాదరావు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తరణి పరచూరి, విశ్వనాథ్, రమణయ్య, యోగేష్, తేజ, వెంకట్, ప్రశాంత్, సుబ్రహ్మణ్యేశ్వర సుబ్బారావు, ప్రసాద్, బాలు, హేమంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**●ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చినదే "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళి పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచీ "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిందన్నారు ఎంపీ. గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ, అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు. ఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉంటున్నారని, వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఇటీవల కూటమి ప్రభుత్వం "స్త్రీ శక్తి" పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఆటోలో వెళ్ళే ప్రయాణికుల సంఖ్య కొంత తగ్గితే ఆటో డ్రైవర్లకి నష్టం జరుగుతుందేమో అనే ఉద్దేశంతో, వీరిని కూడా ఆదుకోవాలని భావించిన మన ముఖ్యమంత్రి ఒక్కొక్క ఆటో డ్రైవర్‌కి 15 వేల రూపాయలు చొప్పున సాయం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు సాయం అందిస్తున్నారని, ఇందులో మన ఏలూరు జిల్లా నుంచి 10,655 మందికి లబ్ధి పొందుతున్నారని, వీరిలో 9,193 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉన్నారన్నారు.

ఈ సాయానికి గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏలూరు జిల్లా ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవింగ్‌లో ఉండే సోదరులు ఈ డబ్బులను ఆటో నిర్వహణ, మరమ్మతులు, కుటుంబ అవసరాలు దేనికైనా వాడుకోవచ్చునని చెబుతూ, ఈ పండుగల సమయంలో ఆటో సోదరులంతా తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఈ సంతోషాన్ని పంచుకుంటూ, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# సామాన్యులకు అండగా ప్రజాదర్బార్

**●కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



రావులపాలెం (చైతన్యరథం): సామాన్యులకు అండగా ఉండేలా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని, ఎవరైనా వచ్చి తమ సమస్యలపై ఇక్కడ వినతులు సమర్పించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 132 మంది తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణరెడ్డి, గుత్తుల రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంక గ్రామాల్లోకి భారీగా వరద నీరు

గోదావరికి వరదనీరు పోటెత్తడంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని పుష్కర్‌ఘాట్‌లతోపాటు లంక గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలను వరదనీరు ముంచేసింది. మండలంలోని జొన్నాడ, బడుగువానిలంక పుష్కర్‌ఘాట్లు మునిగిపోయాయి. బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్ల, మూలస్థానం, జొన్నాడ, ఆలమూరు లంక భూముల్లో వాణిజ్యపంటలు ముంపునకు గురయ్యాయి. మరింత పెరిగితే లంక గ్రామాల్లో పంటలకు భారీ నష్టం ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జొన్నాడ వద్ద రెండు బ్రిడ్జిల మధ్య గోదావరి వరద ఉధృతిగా ప్రవహిస్తుం ది. ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక కాటన్ బ్యారేజీ వద్ద గోదావరి గౌతమి, వశిష్ట నదులు వరద నీటితో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మం గళవారం సాయంత్రానికి బొబ్బర్లంక బ్యారేజ్ వద్ద 12.40 అడుగులకు వరద నీరు చేరుకుంది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు

- ముంపు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. భట్టిప్రోలు మండలంలోని ఓలేరు మరియు పెద్దపులివర్రు గ్రామాలను సందర్శించి, ఇటీవల కృష్ణా నదీ వరదల ప్రభావంతో మునిగిపోయిన పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి... వారి సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వం తక్షణం పంట నష్టాలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అలాగే వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రైతుల పక్షాన నిలబడి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ తాను కృషి చేస్తానని నక్కా ఆనందబాబు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం



పెడన (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయాని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల ద్వారా రైతులకు, ప్రజలకు ఒరిగే ప్రయోజనాలను వివరించేందుకు బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామం ఎంపీడీవో ఆఫీసులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గించడం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ... మరోవైపు సూపర్ జీఎస్టీ సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు.

## జీఎస్టీ 2.0పై ప్రజలకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అవగాహన



సత్తెనపల్లి (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుందని, దీంతో ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. శుక్రవారం జీఎస్టీ తగ్గింపుపై పట్టణంలోని వాణిజ్య దుకాణాలకు వద్ద వెళ్లి వ్యాపారులకు వినియోగదారులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని గడియార స్థభం సెంటర్‌లో వాణిజ్య దుకాణాల్లో వినియోగదారులతో ముచ్చటించి జీఎస్టీ సరళతరంపై ప్రధానంగా అడిగి తెలుసుకున్నారు. జీఎస్టీ 2.0తో చేసిన మార్పులతో కుటుంబానికి నెలకు రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీపై వ్యాపారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వ్యాపారుల ఇబ్బందులు, వసూళ్లలో వ్యత్యాసంపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే జీఎస్టీ తగ్గింపు వ్యాపార వర్గాలకు ఇది ఊరటనిస్తోందన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొండపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్

విజయవాడ (చైతన్యరథం): గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కమిషనర్ రమ్య కీర్తన, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, తదితరులు శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. కొండపల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం వైభవంగా జరిగి కొండపల్లి విశిష్టతను చాటి చెప్పిందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఇకపై ప్రతి ఏటా దసరా ఉత్సవాల సందర్భంగా విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు నిర్వహించాలని భావిస్తున్నామని అన్నారు.

## రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలి : జీవీ ఆంజనేయులు

- ఎరువుల బ్లాక్ మార్కెట్లో తరలించిన, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



వినుకొండ (చైతన్యరథం): రైతులకు కావలసిన యూరియా, డిఏపి ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆయన దృష్టికి వచ్చిన ఎరువుల సమస్యలపై శుక్రవారం వ్యవసాయ కమిషనర్ ఢిల్లీ రావు, డీఈవో జగ్గారావులతో చీఫ్ విప్ జీవీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. రైతు పంట సాగు అవసరాన్ని బట్టి ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ వద్ద ఎరువులు తీసుకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించిన, అధిక ధరలకు విక్రయించిన, ఒకరికి ఎక్కువ మొత్తంలో ఎరువులు ఇచ్చిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్నాడు జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడ రైతులు కావాల్సిన ఎరువులు కొరత లేకుండా పంట సాగు చేసుకునే ప్రతి రైతుకు అవసరాన్ని బట్టి ఎరువులు అందించాలన్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గంలోని సొసైటీ సీవోలతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని సొసైటీలో రైతులకు ఎరువులు అందించాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సొసైటీ పరిధిలోని రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్ద ఎత్తున నిధులు పెంపు : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని 20 మంది రోగులకు యార్లగడ్డ సిఫారసు మేరకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోగుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వెంకట్రావ్ అందజేశారు. బాపులపాడు మండలంలోని ఏడుగురికి రూ.6.80 లక్షలు, ఉంగుటూరు మండలంలోని ఇద్దరికీ రూ.95 వేలు, గన్నవరం మండలంలోని ఏడుగురికి రూ 5.24 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురు రోగులకు రూ.1.36 లక్షలు, వెరసి మొత్తం 20 మందికి రూ.14.36 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా రోగుల కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది రోగులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇందుకోసం ప్రజలందరికీ ఆరోగ్య భీమా సౌకర్యాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. పేద మధ్య తరగతి ప్రజలకు సకల సౌకర్యాలతో కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు ఈ బీమా పథకం ఉపకరిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ప్రయోజనం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ప్రభుత్వం ఇటీవల వ్యవసాయశాఖ పరికరాలపై జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రైతులకు కలిగే ప్రయోజనాలను వ్యవసాయ శాఖ అధికారులు వివరించాలని ఆయన సూచించారు. జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సమావేశంలో సూపర్ జీఎస్టీ సేవింగ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు మరియు వ్యవసాయ పనిముట్లు, ఉపకరణాల తగ్గింపు వివరాలను అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు తదితరాల ధరలు తగ్గుతాయన్నారు. జీఎస్టీ తగ్గింపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు అన్ని వర్గాలవారికీ ఊరట ఇచ్చిందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనకరమైన జీఎస్టీ విధానాన్ని అందరికీ అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ట్రాక్టర్ల టైర్లు, ఇతర సామగ్రిపై 18 శాతం జీఎస్టీ ఉండేదని, దానిని 5 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. ఈ విషయాలను రైతులకు తెలియజేసి జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే రాము అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వెటర్నరీ JD N.ch నరసింహారావు, డీడీ అగ్రికల్చర్ మనోహర్రావు, వెటర్నరీ మరియు వ్యవసాయశాఖ, పసుల శాఖ అధికారులు అధికారులు శ్రీనివాసరావు, జ్యోతి రమణి, జగదీష్ బాబు, కవిత, సునీత శర్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంత్రి నారా లోకేష్‌ను కోరారు. శుక్రవారం రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్లు, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, తాజా రాజకీయ అంశాలు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు ముఖ్యమైన వినతి పత్రాలను నారా లోకేష్‌కు అందజేశారు. "గుంటూరులో ఎన్నో ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయి. అవి పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వాటిని తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాం" అని తెలిపారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన దృష్టికి తీసుకొచ్చిన అంశాల గురించి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, తప్పనిసరిగా సహాయ, సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు.

# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

## సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి, (చైతన్యరథం): సర్వేపల్లి నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల కోసం కూటమి ప్రభుత్వం మళ్లీ మాట నిలబెట్టుకుంది. జిల్లాలోని 18,902 మంది ఆటో డ్రైవర్లకు రూ.28.35 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమైంది. వైసీపీ హయంలో వాహనమిత్ర పథకం కింద ఒక్కో డ్రైవర్‌కు రూ.10,000 చొప్పున మాత్రమే అందగా, ఈసారి ఒక్కో వ్యక్తికి రూ.15,000 చొప్పున, మరింతగా ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో, లబ్ధిదారుల సంఖ్యనే కాదన్నారు. మొత్తంగా లబ్ధి చేకూరే మొత్తం కూడా గణనీయంగా పెరిగింది. ఈ మేరకు ముత్తుకూరులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, "ఆటో డ్రైవర్ సోదరులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. మీ సేవకు ఇది కృతజ్ఞత సూచకం," అని పేర్కొన్నారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లాలో ఇప్పటి వరకూ లభించిన మొత్తమే కాదు, రేపు ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుందన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు, సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ఆటో డ్రైవర్లంతా రిలయన్స్ రోడ్ కూడలి నుంచి ముత్తుకూరు ఎంపీడీఓ కార్యాలయం వరకు ఆటో ర్యాలీలో పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా చూస్తే, మొత్తం రూ.460 కోట్ల మేరకు ప్రయోజనం 3.11 లక్షల మంది ఆటో డ్రైవర్లకు కలగనుంది. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందించడంతో కొంత మేర ఆదాయాన్ని కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం మద్దతుగా నిలుస్తోంది.



# జీఎస్టీ సంస్కరణలతో మెరుగైన ఫలితాలు

మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని ప్రైవేట్ దుకాణానికి వెళ్ళి ూటమి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీసంస్కరణల అమలు అనంతరం వినియోగదారుల అనుభూతిని తెలుసుకోవడం కోసం వెళ్ళారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన " సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ " కార్యక్రమంలో భాగంగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో కలిసి పలు ప్రైవేటు దుకాణాలను ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు పరిశీలించారు.

# జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు మేలు

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు, (చైతన్యరథం): కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని అన్ని రంగాలకు ఒక 'సూపర్ గిఫ్ట్'గా జీఎస్టీ 2.0 సంస్కరణలను తీసుకువచ్చిందని కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి సగటున15,000 వరకు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో, జీఎస్టీ 2.0 తో ధరలు తగ్గి సామాన్య ప్రజలకు ఊరటనిచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. జీఎస్టీ 2.0 ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా కందుకూరు పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. గ్రామ దేవత అంకమ్మ తల్లి దేవస్థానం వద్దనుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలను కరపత్రాల రూపంలో పంపిణీ చేసి, ఎమ్మెల్యే స్వయంగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో నాలుగు స్లాబ్లుగా ఉన్న జీఎస్టీని ప్రస్తుతం రెండు స్లాబులుగా మార్చారన్నారు. స్లాబ్‌లో మార్పును వ్యాపారస్తులు స్వాగతిస్తూ దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయని పాల ఉత్పత్తులు, హార్డ్వేర్, నిత్యావసర వస్తువులు వంటి అన్ని వస్తువులు చౌకగా లభిస్తున్నాయని. వ్యవసాయ రంగానికి జీఎస్టీ తగ్గింపుతో రైతులు పెద్ద మొత్తంలో ఆదా అవుతుందని, ఉదాహరణకు వాహనాలు కొనుగోలు చేసే రైతులు సుమారు 40,000 వరకు ఆదా చేసుకోగలరు. చిరు వ్యాపారులు, గృహిణులు, విద్యార్థులు, యువ సాంకేతిక నిపుణులు అందరూ లాభం పొందుతున్నారున్నారు. వ్యాపార రంగంలో అమ్మకాలు పెరిగి, ఆర్థిక వ్యవస్థకు ఊపిరి అందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా సూపర్ సిక్స్, సూపర్ సేవింగ్స్

## ప్రారంభించిన కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు, (చైతన్యరథం): మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ సిక్స్, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజా బాబు ప్రారంభించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు, ఒంగోలు సభ్యులు దామచర్ల జనార్ధనరావు, దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, జిల్లా లోని ప్రజా ప్రతినిధులు, నగర మేయర్ గంగడ సుజాత తదితర నాయకులు, అధికారులు రైతులు ఉన్నారు.



# విజయవంతంగా దిశ సమావేశం




ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలు పట్టణంలోని ప్రకాశం భవన్‌లో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు అధ్యక్షతన జరిగిన "దిశా సమావేశంలో" గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

## పాల్గొన్న టీడీపీ నాయకులు

నెల్లూరు, (చైతన్యరథం): వర్షాల్లో తడవకుండా పారిశుద్ధ్య కార్మికుల కోసం రెయిన్ కోట్లు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పంపిణీ, 47 డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత రావు, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ పొలిటికల్ టీం తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అద్దంకి చంద్రశేఖర్, అధ్యక్షుడు సిద్ది కళాచారి, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, షేక్ ఫిరోజ్, బుత్ ఇంచార్జ్‌లు వీరమల్లు చంద్ర, నీలకంఠం మునికృష్ణ, కల్వకుంట సుధా, కంచి కృష్ణ, మహిళా టీం గుంజి రత్నమ్మ, బెల్లంకొండ తులసి, పాజర్ల సుహాసిని, పట్నం కవిత, సానిటరీ మేస్త్రి విజయ్, శేఖర్, మోసెస్, 47 డివిజన్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.







# వైభవంగా శ్రీవారి బాగ్ సవారి ఉత్సవం

తిరుమల, (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వం స్వామివారికి తిరుమలలో ఏడాదిలో నిర్వహించే ఉత్సవాల్లో కీలకమైన భాగ్ సవారి ఉత్సవాన్ని శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయిన మరుసటి రోజు బాగ్ సవారి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఆనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు. పూచోటకు మానవ రూపంలో వెళ్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారులవారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే, స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి వచ్చింది సాక్షాత్తు స్వామివారేననే విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని విడిపించి విముక్తురాలిని చేసి, పూలబుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తుడి భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోకి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోకి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్ సవారి ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం మండపం నుంచి బయలుచేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోకి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ముగిసింది.



# హుషారెత్తిన జీఎస్టీ సంస్కరణల ర్యాలీ


జమ్మలమడుగు, (చైతన్యరథం): స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి తాడిపత్రి రోడ్డు మీదగా ఎమ్డీఓ ఆఫీస్ వరకు రైతు సోదరులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బహిరంగ సభలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ సి. ఆదినారాయణ రెడ్డి మాట్లాడారు. కడప పార్లమెంట్ అభ్యర్థి జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ. సి. భూపేష్ సుబ్బారామిరెడ్డి, సాయి శ్రీ, జమ్మలమడుగు మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ మల్లికార్జున, వ్యవసాయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైబీ హాళ్లిలో వైసీపీ ఖాళీ

**వైసీపీని వీడిన వైబీ హళ్ళి నాయకులు, కండువా కప్పి టీడీపీలో చేర్చుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**



మడకశిర, (చైతన్యరథం): వైబీ హళ్లి పంచాయతీ వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రా, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. మడకశిర పట్టణం క్యాంపు కార్యాలయంలో మడకశిర మండలం వైబి హళ్లి పత్తి కుంట గ్రామానికి చెందిన జయసింహ, శ్రీధర్, చక్రంరాజు హనుమంతగౌడ్, రంగరాజు, నరసే గౌడ్ లక్ష్మప్ప, వీరితోపాటు 50 కుటుంబాలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువ కప్పి తెలుగుదేశం పార్టీ లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు సింగల్ విండో అధ్యక్షుడు నాయకులు పాల్గొన్నారు.




# తిరుపతిలో విస్తృతంగా తనిఖీలు

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతిలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వేస్టేషన్, లింకు బస్టాండ్. విష్ణునివాసం తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్లతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం దాదాపు రెండు గంటలపాటు తనిఖీలు చేశారు. తమిళనాడులోని పలు రాజకీయ, సినీ ప్రముఖులకు బాంబు బెదిరింపు మెయిల్స్ తిరుపతి పేరు ఉన్నట్లు అక్కడి పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తిరుపతిలోని పోలీసు ప్రత్యేక విభాగం అప్రమత్తమైంది. తిరుమల, శ్రీకాళహస్తి, తిరుచానూరు. ఆలయాల్లో విస్తతంగా తనిఖీలు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రెండు. బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. నగరంలోని ఆరు ప్రాంతాల్లో క్షుణ్ణంగా జల్లెడ పట్టే కార్యక్రమం చేపట్టారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణలతో దళితులు, గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగులు

**ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్**



అమరావతి, (చైతన్యరథం): ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలోనే కాదు, సామాజిక సమానత్వ దిశగా కూడా ఒక కొత్త విప్లవానికి నాంది పలుకుతాయని, గతంలో జీఎస్టీ అమలు విషయంలో అనేక ఇబ్బందులు ఎదురైనా, ఇప్పుడు వచ్చిన మార్పులు చిన్న వ్యాపారులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా దళితులు గిరిజన సమాజానికి కొత్త అవకాశాలను అందిస్తున్నాయని ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు. జీఎస్టీ 2.0 విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు. . 'స్వయం ఉపాధిపై ఆధారపడి చిన్న చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు నడిపే దళితులు, గిరిజనులు ఈ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయన్నారు. జీఎస్టీ 2.0లో చిన్న వ్యాపారాలపై పన్ను భారం తగ్గించడం, టర్నోవర్ పరిమితిని పెంచడం, ఆన్‌లైన్ సౌకర్యాలను సరళతరం చేయడం వల్ల వారిలో వ్యాపార విస్తరణకు మార్గం సుగమమైంది. దీని వల్ల గిరిజన ప్రాంతాల్లోని చిన్న ఉత్పత్తులు, హస్తకళలు, అటవీ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా మార్కెట్ దక్కించుకునే వీలు కలుగుతోందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పారదర్శకత పెరిగి, పన్ను ఎగవేతలు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరుగుతుంది. ఆ అదనపు వనరులను ప్రభుత్వం దళిత, గిరిజన సంక్షేమంపై, మౌలిక సదుపాయాలపై, పరిశ్రమల అభివృద్ధిపై ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రహదారులు, విద్యాసంస్థలు, పరిశ్రమల విస్తరణ జరగడం ద్వారా దళితులు, గిరిజనులకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.జీఎస్టీ 2.0 సంస్కరణలతో కలిగే మరొక ముఖ్యమైన అంశం ఆర్థిక చేర్పు. జీఎస్టీ 2.0 డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల వారు, ముఖ్యంగా దళితులు, గిరిజనులు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు అవ్వడం వల్ల వారికి బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాల లబ్ధి మరింత సులభంగా అందుతుందన్నారు. దీని ద్వారా వారు కూడా ప్రధాన ఆర్థిక ప్రవాహంలో భాగమవుతారు కొనియాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రథసారధిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఈ ప్రక్రియను మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనులు సాధారణంగా ఆర్థిక వెనుకబాటుతనంతో అవకాశాలను కోల్పోయేవారు. కానీ జీఎస్టీ 2.0లో తీసుకువచ్చిన పన్ను రాయితీలు, సరళమైన విధానాలు, ఎగుమతులకు ఇచ్చిన ప్రోత్సాహకాలు వీరి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి దోహదం చేస్తాయన్నారు. ఇది కేవలం వ్యాపార అభివృద్ధికే కాకుండా సామాజిక సమానత్వం బలపడేందుకు కూడా ఒక పెద్ద అడుగుగా చెప్పుకోవచ్చని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు కేవలం ఆర్థిక వ్యవస్థను బలపరిచే యంత్రాంగం మాత్రమే కాదుబీ అది దళితులు, గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపే ఒక సామాజిక సంస్కరణగా నిలువనుంది. పన్ను విధానాలు సులభతరం కావడంతో చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని ద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాలు కూడా అభివృద్ధి పథంలో దూసుకెళుతాయని అన్నారు.

# ముంచుకొచ్చిన శక్తి తుపాను

**ఈ ఏడాది అరేబియా సముద్రంలో తొలిసారి**



దేశ పశ్చిమ తీరంలో 'సైక్లోన్ శక్తి' ముంచుకొస్తోంది. ఈ ఏడాది అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ శుక్రవారం వెల్లడించింది. ద్వారకకు నైరుతి దిశగా 240 కిలోమీటర్ల దూరంలో పోరుబందర్‌కు పశ్చిమం వైపు 270 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. మరో మూడుగంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చని అంచనా వేసింది. ఈ తుపానుకు 'శక్తి' అని పేరు పెట్టారు.

ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీరప్రాంతంగా కలిగిన 13 దేశాలు తుపాను పేర్లను నిర్ణయిస్తాయి, భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మియన్మార్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యూఏఈ యెమెన్ ఆ దేశాలు కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటుంది. అదే సమయంలో మరో తుపాను వస్తే ఎలా అని ఆలోచించి వాటికి పేర్లు పెట్ట డం ప్రారంభించారు. ఈ సారి శక్తిపేరును శ్రీలంక పెట్టింది. ఒక్కు తుపానుకు ఒక్కో పేరు పెడితే డిజాస్టర్ మేనేజిమెంట్‌కు, మీడియాకు, సాధారణ ప్రజలకు ఇది ఫలానా తుపాను అని గుర్తుండిపోతుంది. అంతేకాకుండా ఆ పేరుతో ప్రజలను అప్రమత్తం చేసే అవకాశం ఉంటుంది. ఈ పేర్లు వీలయి నంత చిన్నగా, సులభంగా పలికే విధంగా ఉండాలనే నిబంధన ఉంది.

ప్రపంచ వ్యాప్తంగా ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాలు, నాలుగు ప్రాంతీయ ఉష్ణమండల తుపాను హెచ్చరిక కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాలు తుపానుల గురించి సలహాలు, సమాచారం ఇస్తుంటాయి. అలాగే వాటికి పేర్లు పెడుతుంటాయి. ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాల్లో భారత వాతావరణశాఖ ఒకటిగా పనిచేస్తోంది. ఇది ఉత్తర హిందూ మహా సముద్రంపై గరిష్టంగా గంటకు 60 కిలోమీటర్ల ఉపరితల వేగంతో గాలులు వీచే తుపాన్లకు పేర్లు పెడుతుంది. అక్షర క్రమం ఆధారంగా ఒక్కో దేశం ఓ తుపానుకు పేరును సూచిస్తుంది. ప్రతి సారి ఆ పేరు కొత్తగా... మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలి. పేరు 8 అక్షరాలకు మించరాదు. అది ఏ సభ్య దేశానికి అభ్యంతరకరంగా ఉండకూడదు. ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు.

## చిరిగిపోయిన కోర్టు రికార్డులు

**నిర్దోషులుగా విడుదలైన నిందితులు**

*ఓ కేసుకు సంబంధించిన రికార్డులు చిరిగిపోవడంతో ఐదుగురు నిందితులను ఓ సెషన్స్ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. 32 ఏళ్ల క్రితం జరిగిన హత్య కేసులో పత్రాలు కన్పించకపోవడంతో పాటు సరైన సాక్ష్యాలు సమర్పించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని ఈ సందర్భంగా మహారాష్ట్రలోని థానే కోర్టు పేర్కొంది. 1962లో సాఫ్రూట్ అశోక్ నగర్‌లో లక్ష్మీ ప్రేమ్ చంద్ భాటియా అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. దీనికి సంబంధించి ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, ఈ కేసు విచారణలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో నిందితులకు బెయిల్ మంజూర యింది. ఆ తర్వాత వారి ఆచూకీ తెలియక పోవడంతో కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇక, తాజాగా అదనపు సెషన్స్ జడ్జి సయ్యద్ ఈ కేసును విచారించారు. కేసుకు సంబంధించి వార్డ్, సాక్షుల వాంగ్మూలాలు సహా కీలకపత్రాలు చిరిగిపోయాయని న్యాయమూర్తి పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక కూడా అందుబాటులో లేని విషయాన్ని ప్రస్తావించారు. దీంతో ఐదుగురు నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు.*

## కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చొద్దు

**- నటుడు విజయ్ పార్టీ పిటిషన్‌పై మద్రాసు హైకోర్టు ఆగ్రహం**
**- కరూర్ తొక్కిసలాటపై సిట్ ఏర్పాటుకు ఆదేశం**



తమిళనాడులోని కరూర్ ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్ విచారణకు ఆదేశించింది. ఐజి అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది. ఈ తొక్కిసలాట ఘటన కేసు ఎఫ్ఐఆర్లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరును ఎందుకు చేర్చలేదనే రిట్ పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఘటన జరిగిన తర్వాత టీవీకే నేతలందరూ అక్కడ నుంచి వెళ్లిపోవడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ప్రమాదాన్ని పట్టించుకోకుండా పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడం వాళ్ల ఆలోచనా ధోరణిని తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. 41మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని మండిపడింది. కరూర్లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసిందని పేర్కొంది. ఎక్కువ సంఖ్యలో వచ్చే ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా అని ధర్మాసనం, కార్యక్రమ నిర్వాహకులు, పోలీసులను ప్రశ్నించింది. ఇంత జరిగిన తర్వాత కూడా మేం కళ్లు మూసుకోలేమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. టీవీకే నాయకులు బుస్సీ ఆనంద్, సిటీఆర్ నిర్మల్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలను రిజర్వ్ చేసినట్లు జస్టిస్ సెంథిల్ కుమార్ తెలిపారు.

ఈ ఘటనపై శుక్రవారం ఉదయం కూడా విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు సీబీఐ దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ వేసిన పిటిషన్ను తోసిపుచ్చింది. విజయ్ వేసిన పిటిషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసింది. కరూర్ ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభదశలోనే ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. ఈ క్రమంలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. ఈ సందర్భంగా కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది. సీబీఐ దర్యాప్తు కోరుతూ భాజపా న్యాయవాది జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. ఇక, విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు కోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది.

## వృద్ధి చెందుతున్న భారత ఆర్థిక పరపతి

**- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే సంక్షోభాలను ఎదుర్కొంటున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. శుక్రవారం ఢిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉంది. మన ఆర్థిక పరపతికి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి. కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.... నిర్మాణాత్మక మార్పులు అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మల సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు.

## సీఎం స్టాలిన్, నటి త్రిషలకు బాంబు బెదిరింపులు

**తమిళనాడులో కలకలం.. అప్రమత్తమైన అధికారులు**



తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. సినీ, రాజకీయ ప్రముఖుల ఇళ్లతో పాటు పలు ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, సినీ నటి త్రిష నివాసాలతో పాటు భాజపా ప్రధాన కార్యాలయానికి, డీజీపీ ఆఫీసుకి, రాజ భవన్కు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్ల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదని తెలిపారు. ఇక, తాజా బెదిరింపుల నేపథ్యంలో చెన్నైలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇక, బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. గత ఆరు రోజుల్లో ఇలాంటి బెదిరింపులు రావడం ఇది మూడోసారి.

# కీలక సరిహద్దు స్థావరాలపై పాక్ కన్ను

**కదిలితే కరాచీ లేచిపోతుందని రక్షణ మంత్రి రాజనాథ్ సంచలన హెచ్చరిక**



పాకిస్థాన్ సర్ క్రీక్ వద్ద దుస్సాహసాలకు పాల్పడితే కరాచీ దద్దరిల్లుతుందని దసరా నాడు రాజ్నాథ్ సింగ్ హెచ్చరించడం సంచలనం సృష్టించింది. రక్షణ మంత్రి వద్ద ఏ సమాచారం లేకుండా అలా మాట్లాడరన్నది సుస్పష్టం. గత చరిత్రను పరిశీలిస్తే పాక్ ఇక్కడ దుస్సాహసాలకు పాల్పడిన చరిత్ర ఉంది. ఇదొక్కటే కాదు, గుజరాత్లోని జునాగఢ్‌పై కూడా పాక్ కన్నేసింది. పాకిస్థాను1965 నాటికి అమెరికా కూటమి సెంటో ఆశీస్సులతో అత్యాధునిక ఎఫ్-86ఎఫ్ సేబర్ జెట్లు, ఎం 47, ఎం48 పట్టన్ ట్యాంకులు సహా పలు ఆయుధాలను సమకూర్చుకొంది. మరోవైపు భారత్ తీవ్రమైన కరవు, 1962లో చైనాతో యుద్ధంలో ఎదురుదెబ్బలతో ఇబ్బందిపడింది. దీంతో తన అత్యాధునిక ఆయుధాలు వాడి భారత్ భూభాగాలను ఆక్రమించాలనే దుర్బుద్ధి పుట్టింది. తొలుత భారత్ శక్తిని అంచనా వేయడానికి ఓ పరీక్షలాగా 1965 ఏప్రిల్ ఆపరేషన్ డిజర్ట్ హాక్ పేరిట రాణ్ ఆఫ్ కచ్‌లోకి పాక్ దళాలు చొచ్చుకొచ్చాయి. భారత్ సైన్యం భీకరంగా ఎదురుదాడి చేసింది. చివరికి యూకే మధ్యవర్తిత్వంతో యథాతథస్థితిని నెలకొల్పారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరిట కశ్మీర్‌ను ఆక్రమించుకొనేందుకు దాడి చేసి ఘోరంగా పరాజయం పాలయింది. కానీ, ఈ యుద్ధంలో రాణ్ ఆఫ్ కచ్ వద్ద గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంత్ రాయ్ మెహతా ప్రయాణిస్తున్న బీచ్ క్రాఫ్ట్ విమానాన్ని పాక్ జెట్లు కూల్చేశాయి.

సర్ క్రీక్‌పై పాకిస్థాన్ ఎప్పటినుంచో కన్నేసింది. ఆ దేశ నౌకాదళానికి చెందిన బ్రెగ్వెట్ అట్లాంటిక్ విమానం 1988లో సరిహద్దులు దాటి సర్ క్రీక్‌పై ప్రయాణించింది. నాడు భారత్‌కు చెందిన మిగ్-21 జెట్ దానిని కూల్చేసింది. ఈ ఘటనలో 16 మంది పాక్ నేవీ అధికారులు మరణించారు. కార్గిల్ ముగిసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఆ తర్వాత పాక్ మెరైన్ యూనిట్లను ఇక్కడికి తరలించింది. అదే ఏడాది భారత మిగ్‌పై ఓ క్షిపణిని ప్రయోగించింది. కానీ, నాడు మన రాకెట్ దాని నుంచి సురక్షితంగా తప్పించుకొంది..

***జునాగఢ్‌ను మ్యాప్‌లో చేర్చిన పాక్...***

2020లో గుజరాత్లోని జునాగర్ కూడా తమదే అంటూ పాక్ కొత్త వాదనను తెర పైకి తెచ్చింది. దీనికి అనుకూలంగా నాటి ఇమ్రాన్ సర్కారు తమ దేశ మ్యాప్లో ఆ ప్రాంతాన్ని చూపించడం మొదలు పెట్టింది. స్వాతంత్ర్యం లభించిన కొత్తల్లో జునాగఢ్ సంస్థానాన్ని తమలో విలీనం చేసుకోవాలని పాక్ తీవ్రంగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. 2019 నుంచి భారీగా మోహరింపులు. 2019 నుంచి పాక్ సర్ క్రీక్ వద్ద భారీగా సైనిక మోహరింపులు చేపడుతోందని మీడియా కథనాలు వెలువడ్డాయి. వీటిల్లో ఇన్ఫాంట్రీ, యాంఫీబియన్ బెటాలియన్లు, నిఘా కోసం కోస్టల్ డిఫెన్స్ బోట్లు, ఎయిర్ ఢిఫెన్స్ యూనిట్లు వంటి వాటిని ఇక్కడికి తరలించింది. గుజరాత్ రాష్ట్రంలో సర్ క్రీక్ రేఖ 90 కిలోమీటర్ల పొడవు, 1-3 కిలోమీటర్ల వెడల్పుతో వివాదాస్పద సరిహద్దు రేఖగా ఉంది. సర్ క్రీక్ అనేది అనిశ్చల అలల ప్రాంతం. తరచూ తన ఉనికిని మారుస్తుంది. పాకిస్థాన్ సర్ క్రీక్ ను అంగీకరిస్తూనే ఆ రేఖ తూర్పుతీరానికి సరిహద్దుగా గుర్తించాలని వాదిస్తోంది. భారత్ మాత్రం దాని మధ్యభాగం నుంచి సరిహద్దుగా గుర్తించాలని చెబుతోంది. అందుకు కారణం అధిక ఆటుపోటుల కాలంలో ఈ క్రీక్ నౌకాయానానికి అనుకూలంగా ఉంటుందని భారత్ భావిస్తోంది. వాస్తవానికి ఈ ప్రదేశం మొత్తం బురద నేలలతో ఉండటం వల్ల సైనికులు దాడులకు పాల్పడటం కొంత కష్టమే. ఇక్కడ చమురు నిల్వలు ఉండే అవకాశాలు ఉండటంతో దీనికి ప్రాధాన్యం పెరిగింది. అంతేకాదు, సముద్ర సరిహద్దుల నిర్ధరణ, ఎక్స్ క్లూజివ్ ఎకనామిక్ జోన్‌పై దీని ప్రభావం పడుతుంది. దాదాపు 36 కిలోమీటర్ల పొడవున్న సర్ క్రీక్ పై ఎన్నిసార్లు చర్చలు జరిపినా సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడలేదు. పాకిస్థాన్ అతిపెద్ద పోర్టు నగరమైన కరాచీ ప్రాంతం సర్‌కు నైరుతి దిశలో ఉంటుంది. ఈ ప్రాంతంపై పట్టు సాధిస్తే కరాచీకి భద్రత లభిస్తుందని పాక్ భావిస్తోంది. ఎందుకంటే సర్ క్రీక్ నుంచి జల మార్గాల మీదుగా కరాచీ రేవుకు చేరుకోవచ్చు.

# ట్రంప్ నిర్ణయాలతోనే అమెరికాకు ముప్పు

**భారత్‌పై దెబ్బ పడనివ్వం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై టంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కు ఎదురుదెబ్బ తగులుతుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటీ! అని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

# త్వరలో అఫ్గాన్ మంత్రి భారత్ పర్యటన

**కొనసాగుతున్న దౌత్య సంబంధాలు**

అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి అమీరాఖాన్ ముత్తాబీ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నెల రెండో వారంలో ఆయన ఢిల్లీకి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయనపై ఉన్న ప్రయాణ నిషేధం మినహాయింపునకు ఐరాస భద్రతా మండలి ఆమోదం తెలిపిన నేపథ్యంలో ముత్తాఖీ భారత పర్యటన చేపట్టనున్నారు.

తాలిబన్లు అఫ్గాను చేజిక్కించుకున్న తర్వాత అక్కడి నాయకత్వం భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి తాలిబన్ విదేశాంగ మంత్రి గత నెలలోనే భారత్‌లో పర్యటించాలని భావించారు. అయితే, తాలిబన్ నేతలపై భద్రతా మండలి ఆంక్షలు ఉండటంతో విదేశీ ప్రయాణానికి మినహాయింపు కోరాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భారత్ పర్యటనకు మినహాయింపు ఇవ్వాలని ఆంక్షల కమిటీని ముత్తాఖీ కోరినప్పటికీ.. ఆ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న పాకిస్థాన్ అందుకు అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. దీంతో ఆయన పర్యటన రద్దయ్యింది.

తాజాగా ఈ మినహాయింపునకు ఆమోదం తెలిపినట్లు యూఎన్ఎస్ సీ ప్రకటించడంతో భారత్ పర్యటనకు మార్గం సుగమమైంది. అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత అఫ్గాన్లో తాలిబన్లు పాలన మొదలు పెట్టినప్పటికీ.. భారత్ సహా అనేక దేశాలు దీనిని అధికారికంగా గుర్తించలేదు. అయితే, భారత్ మాత్రం అఫ్గాన్లో దౌత్యకార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఈ ఏడాది మే నెలలో అఫ్గాన్ మంత్రితో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఫోన్లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని స్వాగతించారు. అంతకుముందు విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్త్రీ కూడా గతేడాది దుబాయ్ పర్యటన సందర్భంగా ముత్తాఖీతో సమావేశమయ్యారు.

# ట్రంపా మజాకా

**అనుకున్నది జరక్కపోతే ఇక అంతే! - పురాతన కత్తి ఇవ్వలేదని మ్యూజియం నిర్వాహకుడికి వేధింపులు**



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవిలోకి వచ్చాక తాను అనుకొన్నది జరగకపోతే అస్సలు ఊరుకోవడం లేదు. దీనికి సంబంధించి తాజాగా మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని రాజుకు బహూకరించాలనుకొని, కత్తి పంపించమని ఆ మ్యూజియం ప్రతినిధులకు కబురు పెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే. నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులుకున్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి బసన్హావర్ లైబ్రరీ ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగశాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం బసన్హావర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్ హెల్మినా దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేదిలేక, ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్‌కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్జ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు. తాను తప్పుగా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అయితే ఇటీవల ఆయనకు ఉన్నతాధికారులు ఫోన్ చేసి రాజీనామా చేయాలని లేకపోతే తొలగిస్తామని తేల్చిచెప్పారు. దీంతో ఆరింగ్టన్ రాజీనామా చేశారు. తనకు చరిత్ర, ఉద్యోగం అంటే చాలా ఇష్టమని ఆయన వాపోయారు. బసన్హా హోవర్ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్ర సేనలకు ఐరోపాలో సుప్రీం కమాండర్‌గా వ్యవహరించారు. 1953 నుంచి 1961 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేశారు.

# యుద్ధం ఆపకపోతే అంతు చూస్తా

**- హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక**

వాషింగ్టన్ డీసీ ఇజ్రాయెల్, హమాస్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై డొనాల్డ్ ట్రంప్ హనూస్‌కు డెడ్‌లైన్ విధించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) గాజా ప్రణాళికపై ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. యుద్ధాన్ని ముగించాలన్న తన ప్రణాళికను అంగీకరిస్తూ సంతకం చేయకపోతే హమాస్‌కు నరకం చూపిస్తానంటూ సామాజిక మాధ్యమాల వేదికగా పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహూ కలిసి 20 సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఒప్పందం



కుదిరిన 72 గంటల్లో బందీలందరినీ హమాస్ విడుదల చేయాలి. ప్రతిగా 250 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టాలి. 1700 మంది సాధారణ పౌరులనూ వదిలిపెట్టాలి. అలాగే, గాజా పాలనలో హమాస్ పాత్ర ఉండదు. దాని ఆయుధ వ్యవస్థలను, సొరంగాలను ధ్వంసం చేయాల్సి ఉంటుంది. అందువల్ల ట్రంప్ ప్రతిపాదనలపై సర్వత్రా ఆమోదం లభిస్తోంది. ఇజ్రాయెల్ దీనికి ఇప్పటికే అంగీకరించగా, అధ్యయనం చేశాక చెబుతామన్న హమాస్ ఇంతవరకు ఏమీ తేల్చలేదు. ఈ నేపథ్యంలోనే చివరి అవకాశంగా ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. మరోవైపు, ట్రంప్ ఫార్ములాలోని ఆయా అంశాలపై అంగీకారం కుదిరితే యుద్ధం ముగిసినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు భారత్, చైనా, రష్యా సహా పలు దేశాలు ట్రంప్ ప్రతిపాదనలకు సమ్మతిని తెలియజేశాయి.

# అమెరికా యూనివర్సిటీలపై శ్వేతసౌధం కొరడా

**- విపత్కర పరిస్థితుల్లో విదేశీ విద్యార్థులు**

అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని శ్వేతసౌధం విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని టాప్ యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు విదేశీ స్కాలర్లకు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలంగా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని. పేర్కొన్నారు. వైట్ హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి.



# రన్‌వేపై ఢీకొన్న విమానాలు.. తృటిలో తప్పిన పెను ప్రమాదం



న్యూయార్క్‌లోని లాగార్డియా విమానాశ్రయంలో రెండు విమానాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఒక విమానం రెక్క విరిగిపోగా.. మరో విమానం ముందు భాగం దెబ్బతింది. టాక్సింగ్ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. తక్కువ వేగంతో ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని, ప్రయాణికులందరూ సురక్షితమని అధికారులు పేర్కొన్నారు. డెల్టా ఎయిర్లయిన్స్‌కు చెందిన విమానాల్లో ఒకటి 32 మంది ప్రయాణికులతో వర్జీనియాలోని రోనోక్‌కు వెళ్లేందుకు టేకాఫ్ అవుతోంది. అదే సమయంలో నార్త్ కరోలినాలోని వార్లెట్ నుంచి 61 మంది ప్రయాణికులతో మరో డెల్టా విమానం ల్యాండ్ అవుతోంది. ఈ క్రమంలోనే రన్వేపై రెండు విమానాలు అతిదగ్గరగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో విమాన సిబ్బంది ఒకరు గాయపడడంతో అసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో శబ్దం రావడంతో ప్రయాణికులందరూ ఉలిక్కిపడ్డారని ప్రత్యక్షసాక్షులు పేర్కొన్నారు. విమానం ఢీకొందని, అందరూ నిశ్శబ్దంగా ఉండాలని పైలట్ వచ్చి చెప్పినట్లు ఓ ప్రయాణికుడు మీడియాకు వివరించాడు. అయితే, వర్జీనియా వెళ్లే విమానాన్ని కొద్దిసేపు ఆపాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ పేర్కొంది. ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# అహ్మదాబాద్‌లో సెంచరీల మోత

- రాహుల్, జురెల్, జడేజా శతకాలు
- తొలి టెస్ట్‌లో పట్టు బిగించిన టీమిండియా
- వెస్టిండీస్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 162 ఆలౌట్
- రెండోరోజు ఆట ముగిసేసరికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 448/5



అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ పట్టు బిగిస్తోంది. రెండో రోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్ల నష్టానికి 448 పరుగుల భారీ స్కోర్ సాధించింది. దీంతో భారత్ మొదటి ఇన్నింగ్స్ లో 286 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓపెనర్ కేఎల్ రాహుల్, వికెట్ కీపర్ ధ్రువ్ జురేల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సెంచరీలతో విజృంభించారు. ఈ ముగ్గురూ ఒకే రోజు శతకాలు నమోదు చేయడం విశేషం. 121/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో టీమిండియా రెండో రోజును ప్రారంభించి, ఆట ముగిసే సమయానికి 128 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. రెండోరోజు ఆట ముగిసే సరికి రవీంద్ర జడేజా 104 (176 బంతులు, 6 ఫోర్లు, 5 సిక్సులు, వాషింగ్టన్ సుందర్ (9, 13 బంతులు) క్రీజులో ఉన్నారు.

121/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన టీమిండియాకు రాహుల్, శుభ్‌మన్ గిల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. గిల్ సరిగ్గా హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్‌తో కలిసి రాహుల్ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. రాహుల్ తన సెంచరీ పూర్తి చేసిన వెంటనే పెవిలియన్‌కు చేరాడు. ఈ సమయంలో ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజాలు విండీస్ బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. వీరిద్దరూ క్రీజులోకి పాతుకుపోయి విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించారు. రిషబ్ పంత్ స్థానంలో జట్టులోకి వచ్చిన జురెల్ తన కు లభించిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నాడు. 190 బంతుల్లో తన తొలి టెస్టు సెంచరీని అందుకున్నాడు. రెండో రోజు ఆట ముగియడానికి కాసేపటి ముందు ఖేరీ పియెరీ బౌలింగ్లో వికెట్ కీపర్ షైహోప్‌నకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మొత్తమ్మీద 210 బంతులు ఎదుర్కొన్న జురెల్.. 15 ఫోర్లు, 3 సిక్సులతో 125 పరుగులు చేశాడు. అయిదో వికెట్‌కు జడేజాతో కలిసి 206 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జురెల్ ఔటయ్యాక జడేజా సైతం తన సెంచరీ మార్కును అందుకున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సరికి క్రీజులో జడేజా పాటు వాషింగ్టన్ సుందర్(9) ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ రెండు, జైడెన్ సీల్స్, జోమెల్ వారికన్, ఖేరీ పియెరీ తలో వికెట్ సాధించారు.

తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ బ్యాటింగ్‌లో విఫలమైంది. ఆ జట్టు 44.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. కరేబియన్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్ (32, 48 బంతుల్లో, 4 ఫోర్లు), షై హోప్ (26, 36 బంతుల్లో, 3 ఫోర్లు), రోస్టన్ చేజ్ (24, 43 బంతుల్లో, 4 ఫోర్లు) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా ఒకరి తర్వాత మరొకరు వరుసగా పెవిలియన్ కు చేరుకున్నారు.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 3, మహ్మద్ సిరాజ్ 4, కుల్‌దీప్ యాదవ్ 2, వాషింగ్‌టన్ సుందర్ 1 వికెట్ తీశారు.

## టీమిండియా, వెస్టిండీస్ తొలిటెస్ట్.. స్టేడియం వెలవెల



అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా టీమిండియా, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్‌కు మైదానంలో అభిమానులు కరవయ్యారు. దీంతో ప్రేక్షకులు లేక స్టేడియం వెలవెలబోతోంది. ఈ మ్యాచ్ గురువారం ప్రారంభమైంది. నేషనల్ హాలిడే (గాంధీ జయంతి, విజయ దశమి) అయినప్పటికీ చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రేక్షకులు మైదానానికి రాలేదు. అలాగే శుక్రవారం రెండోరోజు కూడా స్టాండ్స్‌లో ఖాళీ సీట్లే దర్శనమిస్తున్నాయి. స్టేడియంలో టెస్ట్ మ్యాచ్‌లను చూడ్డానికి ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో అభిమానులు విరాట్ కోహ్లి గతంలో చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. 2019లో రాంచీ టెస్ట్ తర్వాత విరాట్ కోహ్లి మాట్లాడుతూ.. నా ఉద్దేశం ప్రకారం కేవలం అయిదు వేదికల్లోనే టెస్ట్ మ్యాచ్లు నిర్వహించాలి... టీ20, వన్డే మ్యాచ్లను ఏ వేదికల్లోనైనా నిర్వహించొచ్చు... కానీ టెస్ట్ మ్యాచ్లను మాత్రం ఎంపిక చేసిన అయిదు పెద్ద నగరాల్లోని మైదానాల్లోనే నిర్వహించాలి... అప్పుడు మ్యాచ్‌లను వీక్షించడానికి జనాలు ఎక్కువ సంఖ్యలో వస్తారన్నాడు. అయితే టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వారు వీడ్కోలు పలికిన తర్వాత స్వదేశంలో జరుగుతున్న తొలి టెస్ట్ సిరీస్ ఇదే. దీంతో మైదానానికి వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గిందని.. అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

## మూడేళ్ల విరామం తర్వాత.. మీరాబాయికు రజతం



మీరాబాయి చాను మూడేళ్ల విరామం తర్వాత నార్వేలోని ఫోర్డ్‌లో వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో పాల్గొని తన సత్తా చాటింది. మహిళల 48 కిలోల విభాగంలో తృటిలో స్వర్ణాన్ని కోల్పోయి, రజతంతో ముగించింది. మీరాబాయి.. స్నాచ్‌లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్ట్‌ల్లో 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జెర్క్ 110 కిలోలకు పైగా ఎత్తాల్సివచ్చింది. అయితే.. మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్‌లో రాణించింది, 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్ వద్ద ముగించింది. ఈ విధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి రజతం సొంతం చేసుకుంది. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్- గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, బంగారు పతకాన్ని గెలుచుకుంది.

మీరాబాయికి 2022 ఎడిషన్‌లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో రజత పతకం. మొత్తం మీద, ఈ ఈవెంట్లో ఇది ఆమెకు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్‌లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా ఆమెకు ఇది 14వ అంతర్జాతీయ పతకం. తన ఖాతాలో.. 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్ షిప్ లో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం). 2020 ఆసియా ఛాంపియన్షిప్ లో ఒక కాంస్య పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక స్వర్ణం ఉన్నాయి.

## బంగ్లా చేతిలో పాక్ చిత్తు



### మహిళల వన్డే ప్రపంచ కప్

మహిళల క్రికెట్ వన్డే ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ మహిళల జట్టు అదరగొట్టింది. కొలంబో వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ లోనూ సమష్టిగా రాణించిన బంగ్లాదేశ్ విజయం సాధించింది.

టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన పాక్ మహిళా బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ మహిళల జట్టును 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. పాక్ జట్టులో రమీన్ షమీమ్ (23), ఫాతిమా సనా (22), మునీబా అలీ (17), దయానా బేగ్ (16), సిద్రా నవాజ్(15) అలియా రియాజ్ (13) ఇలా ఏ ఒక్కరూ బ్యాటింగ్‌లో బంగ్లా మహిళా బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. షోర్నా అక్తర్ మూడు వికెట్లు తీయగా, మరూఫా అక్తర్, నహిదా అక్తర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిషితా అక్తర్, ఫాతిమా, రబేయా ఖాన్లు తలో వికెట్ దక్కించుకున్నారు.

అనంతరం బ్యాటింగ్ కు దిగిన బంగ్లా మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఫర్గానా (2), షర్మిన్ అక్తర్ (10) తక్కువ పరుగులకే ఔటయ్యారు. ఈ క్రమంలో రుబియా హైదర్ అర్ధశతకంతో (54, 77 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడమే కాకుండా నాటౌట్‌గానూ నిలిచింది. నిగర్ సుల్తానా (23), శోభన మోస్తరీ (24) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. 31.3 ఓవర్లలో 131 పరుగులు చేసిన బంగ్లాదేశ్ ఏడు వికెట్లతో గెలుపొందింది. పాక్ బౌలర్లలో ఫాతిమా, దయానా బేగ్, రమీన్ షమీమ్ తలో వికెట్ తీశారు.

## ధోనీని దాటేసిన జడేజా



టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టు క్రికెట్లో అదరగొడుతున్నాడు. అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో జడేజా సెంచరీతో మెరిశాడు. 2025లో టెస్టుల్లో జడేజా సగటు 75పైగా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు 505 పరుగులు చేశాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ హిస్టరీలో జడేజా 45 మ్యాచ్లు ఆడి 43 సగటుతో 2451 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జడేజా పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్ల బాదిన భారత ఆటగాళ్ల జాబితాలో ఎంఎస్ ధోనిని జడేజా అధిగమించాడు. ధోని తన కెరీర్లో 78 టెస్టు సిక్సర్లు బాదగా.. జడేజా 79 కొట్టాడు. ఈ అరుదైన రికార్డు సాధించిన జాబితాలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తొలి స్థానంలో ఉన్నారు. సెహ్వాగ్ తన కెరీర్లో 90 సిక్సర్లు బాదగా... పంత్ కూడా సరిగ్గా 90 సిక్సర్లు కొట్టాడు. రోహిత్ శర్మ - 67 మ్యాచ్లో 88 సిక్సర్లు బాదాడు.

## సిరాజ్ మరో ఘనత



అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ విజృంభించాడు. నాలుగు వికెట్లు కూల్చి.. కరేబియన్ జట్టు టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. దీంతో పాటు మరో రికార్డునూ సొంతం చేసుకున్నాడు. 2025 క్యాలెండర్ ఇయర్‌లో ఇప్పటి వరకు ఏకంగా 31 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతానికి ఈ జాబితాలో టాప్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నాడు. ఆసీస్ బౌలర్లు మిచెల్ స్టార్క్ (29 వికెట్లు), నాథన్ లైయన్ (24), కరేబియన్ బౌలర్ షామర్ జోసెఫ్ (22)ను ఈ విషయంలో సిరాజ్ అధిగమించాడు. కొంతకాలంగా.. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ, టీమ్ ఇండియాకు ప్రధాన బౌలర్‌గా సిరాజ్ మారాడు. కొత్త బంతితో టాప్ ఆర్డర్ వికెట్లను కూల్చడంలో ఆరితేరాడు. అలాగే క్రీజులో కుదురుకున్న బ్యాటర్లను పెవిలియన్‌కు పంపడంలో ప్రసిద్ధి చెందాడు. ఇలా అద్భుత ప్రదర్శనతో టీమ్ండియాకు టెస్ట్ ఫార్మాట్లో ఇటీవల కాలంలో ఎన్నో విజయాలు అందించాడు. అలాగే జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలోనూ బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపిస్తున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా అయిదో మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయం సాధించి సిరీస్‌ను డ్రా చేసుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. అలాగే ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌నూ నాలుగు వికెట్ల ప్రదర్శనతో సిరాజ్ అద్భుతంగా ప్రారంభించాడు.

చైతన్య రథం
సినిమా
శనివారం 4 అక్టోబర్ 2025 17

# ఈ సారి ఉదిత్ నారాయణ్..



నేటి యువ దర్శకులు సినిమాకు హైప్ ఇవ్వటంలో కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. ఒకప్పుడు స్టార్స్‌గా రాణించిన నటీనటులతో ముఖ్య పాత్రలను చేయిస్తూ సినిమాకు మంచి బజ్ తీసుకొస్తున్నారు. అయితే కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి మరో పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేష్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద పాటను ఒకప్పటి క్రేజీ సింగర్ రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. అదే తరహాలో అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాదారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా... వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఇప్పటికీ చిరంజీవి అభిమానులను అలరిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో ఉదిత్ నారాయణ్ అలరించబోతున్నారు. దీనికి చిరంజీవి డ్యాన్స్, గ్రేస్ తోడైతే వెండితెరపైన నిజంగా సంక్రాంతి సందడే.

# కాంతార చాప్టర్ 1.. రికార్డు

హిట్ మూవీ 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి భారీ అంచనాలతో గురువారం విడుదలైన కాంతార చాప్టర్ -1 ప్రపంచ వ్యాప్తంగా తొలి రోజు రూ.89 కోట్లకు పైగా వసూలు చేసింది. కన్నడ చిత్రానికి తొలిరోజు ఈ స్థాయిలో వసూళ్లు రావడం విశేషం. అదే విధంగా 24 గంటల్లో 'బుక్‌మై షో'లో 1.28 మిలియన్స్‌కు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. ఈ పోర్టల్ వేదికగా ఈ ఏడాదిలో ఈ స్థాయిలో టికెట్లు సేల్ కావడం రికార్డు. ఈ జాబితాలో.. తొలి స్థానంలో 'పుష్ప 2' (1.75 మిలియన్ టికెట్లు) నిలిచింది. రెండో సినిమా 'కాంతార చాప్టర్ 1', ఆ తర్వాత స్థానాల్లో జవాన్(1.14 మిలియన్ టికెట్లు), కల్కి 2898 ఏడీ (1.12 మిలియన్ టికెట్లు) ఉన్నాయి. సగటు ప్రేక్షకుడితోపాటు పలువురు సినీ సెలబ్రిటీలు ఈచిత్రానికి ఫిదా అయ్యారు. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా ఎన్టీఆర్, ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా, తదితర టాలీవుడ్ ప్రముఖులు చిత్ర బృందానికి అభినందనలు తెలియ జేశారు. 'కాంతార చాప్టర్ 1' కన్నడ చిత్ర పరిశ్రమ, భారతీయ సినీ రంగంలో బెంచ్ మార్క్‌లాంటిదని కన్నడ హీరో యశ్ తాజాగా అభివర్ణించారు. ఈ సినిమాకు పనిచేసిన నటులు, సాంకేతిక నిపుణులను ప్రశంసించారు. 'కాంతార', 'కాంతార చాప్టర్ 1'లతో నటుడు, దర్శకుడిగా సత్తా చాటారు రిషబ్ శెట్టి. ఈ ప్రీక్వెల్ మూవీలో రుక్మిణీ వసంత్ హీరోయిన్ కాగా బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో ఆకట్టుకున్నారు.



# నానీ, సుజిత్ సినిమా ప్రారంభం

ఓజీ దర్శకుడు సుజిత్‌తో నేచురల్ స్టార్ నానీ సినిమా ప్రారంభమయింది. 'ఓజీ' విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్డేట్ లేకపోవడంతో ఈచిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్ లోనే సుజిత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్లో ప్రారంభిం చారు. ఈ వేడుకకు హీరో వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి చిత్ర బృందా నికి శుభాకాంక్షలు తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుం దని, మరిన్ని అప్డేట్స్ రాబోతున్నాయని



నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజిత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండ గా.. నాని ప్రస్తుతం దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్‌లో నటిస్తు న్నాడు. నానితో చేయబోయే సినిమాపై ఇటీవల సుజిత్ మాట్లాడుతూ తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్లో ఈ సినిమా ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్ లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రా నికి 'బ్లడీ రోమియో'అనే టైటిల్ ప్రచా రంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.

# కరణ్.. ఫ్యాషన్ రియాలిటీ షో

ప్రేక్షకులకు కొత్తదనాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుండే బాలీవుడ్ దర్శక-నిర్మాత కరణ్ జోహార్ తాజాగా ఆయన మరో కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఫ్యాషన్ రియాలిటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'పిచ్ టు గెట్ రిచ్' పేరుతో అక్టోబర్ 20 నుంచి జియో హాట్‌స్టార్ వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ షో కు కరణ్ జోహార్‌తో పాటు, అక్షయ్ కుమార్, మనీష్ మల్హోత్ర, మలైకా అరోరా న్యాయ నిర్ణేతలుగా ఉండనున్నారు. బాలీవుడ్‌లోని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు, వ్యాపార దిగ్గజాలు ఈ రియాలిటీ షోలో పాల్గొననున్నారు.

మొత్తం 14 మంది ఇందులో పోటీ పడనున్నారు. వారి ఆలోచనలను పంచుకుంటూ ఫ్యాషన్ రంగంలో కొత్త ఆవిష్కరణలను తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. తాజాగా దీనికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. అందులో బాలీవుడ్ స్టార్స్ సైఫ్ అలీ ఖాన్, సారా అలీ ఖాన్, అనన్య పాండేలు సందడి చేశారు. మీ దగ్గర ఫ్యాషన్‌ను ముందుకు తీసుకువెళ్లే ఆలోచనలు ఉంటే.. మా దగ్గర నిధి ఉంది. దాన్ని గెలుచుకోవడా నికి సిద్ధమేనా.. అంటూ కరణ్ ఈ టీజర్‌ను పంచుకున్నారు.

## ప్రముఖ రచయిత లల్లా దేవి కన్నుమూత

ప్రముఖ రచయిత లల్లా దేవి కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. లల్లాదేవి అసలు పేరు పరుచూరి నారాయణాచార్యులు. 2004లో సౌందర్య హీరోయిన్‌గా వచ్చిన 'శ్వేతనాగు' సినిమాకు లల్లాదేవి కథను అందించారు. 150కి పైగా నవలలు, నాటకాలు రచించారు. ఆయన రాసిన వాటిల్లో ఆమ్రపాలి, మహామంత్రి తిమ్మరుసు వంటి నవలలు బాగా ప్రాచుర్యం పొందాయి.

# పాఠ్యాంశాల్లో సైబర్ ఎడ్యుకేషన్..

సామాన్యులతోపాటు సెలబ్రిటీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లలో సైబర్ క్రైమ్ ఒకటి. మాయ మాటలు చెప్పో, ఇంకేదో చేసే బ్యాంకు ఖాతాల్లోని డబ్బు దోచుకోవటమే కాదు మన ఫొటోలను మార్ఫింగ్ చేసి, బ్లాక్‌మెయిల్ చేయడంలాంటి మోసాలు



ఆన్‌లైన్ కేటుగాళ్లకు పరిపాటిగా మారాయి. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు, సెలబ్రిటీలు విజ్ఞప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ సైతం తనవంతుగా సైబర్ నేరాలపై పోరుకి దిగారు. ముఖ్యంగా చిన్నారుల విషయంలో సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో చెబుతూ.. తన కుమార్తె ఎదుర్కొన్న చేదు అనుభవాన్ని పంచుకున్నారు. ముంబయి స్టేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం జరిగిన సైబర్ అవేర్‌నెస్ మంత్ 2025' కార్యక్రమానికి అక్షయ్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కొన్ని నెలల క్రితం ఇంట్లో జరిగిన చిన్న ఘటన గురించి చెప్పాలనుకుంటున్నా. నా కూతురు ఆన్‌లైన్‌లో ఓ గేమ్ ఆడుకుంటోంది. 'నువ్వు ఆడా, మగా? అని ఓ అపరిచితుడి నుంచి మెసేజ్ వచ్చింది.. నా కూతురు ఫిమేల్ అని రిప్లై ఇచ్చింది. 'నీ న్యూడ్ ఫొటోలు పంపగలవా?' అంటూ అతడు మరో మెసేజ్ చేశాడు. వెంటనే మా అమ్మాయి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి, జరిగిందంతా వాళ్లమ్మకు చెప్పింది. ఇది కూడా సైబర్ క్రైంలో భాగమే. దీనిని కట్టడి చేయడం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించేలా సైబర్ ఎడ్యుకేషన్‌ను వీక్లీ సబ్జెక్ట్ గా పెట్టాలని ఈ సందర్భంగా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అక్షయ్ కోరారు.

# యూ ట్యూబ్‌పై రూ.4 కోట్లకు ఐశ్వర్య, అభిషేక్ పరువు నష్టం దావా

యూ ట్యూబ్‌పై అభిషేక్, ఐశ్వర్య దంపతులు పరువు నష్టం దావా వేశారు. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఆమెకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అభిషేక్, ఐశ్వర్య దంపతులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. వీడియో కంటెంట్ వేదిక యూట్యూబ్‌పై రూ.4 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటోలు వాడడానికి వీల్లేదని ఢిల్లీ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా ఏఐతో సృష్టించిన ఫొటోలు, వీడియోలు యూట్యూబ్ వేదికగా దర్శనమిస్తుండటంతో అభిషేక్ దంపతులు కోర్టును ఆశ్రయించారు.

ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ట ను దెబ్బతీసినట్లేనని ఇటీవల కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఐశ్వర్య పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వెబ్‌సైట్లను, గూగుల్ సహా ఇతర ప్లాట్ఫార్మ్ లను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీసులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్ఎల్‌లను బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్ఎల్‌లను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ, సమాచార శాఖకు కోర్టు సూచించింది. అయితే, ఇప్పటికీ ఓ యూట్యూబ్ ఛానల్లో ఐశ్వర్య వీడియోలు కనిపిస్తున్నాయి. ఏఐ ఆధారిత కంటెంట్ క్రియేట్ చేస్తున్న సదరు యూట్యూబ్ ఛానల్లో ఏకంగా 259 వీడియోలు ఉన్నాయి. వీటిలో అభిషేక్, ఐశ్వర్యలు వేర్వేరు వ్యక్తులతో ఉన్న వీడియోలు కూడా ఉండటం గమనార్హం. కోర్టు ఆదేశాలను గూగుల్ పాటించకపోవడంతో ఐశ్వర్య దంపతులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

